# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 135, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -27 - జూలై - 2025


## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

PM Modi Remains

The Most Trusted Leader in The World

వివరాలు 2లో..




'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం

మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు

ఈ జాబితాలో దక్షిణ కొరియాకు

చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం




వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు: సీఎం రమేశ్

సీఎం రమేశ్ కు రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారన్న కేటీఆర్!

రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్

కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టీకరణ

## బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా

# పెట్టుబడుల సాధనే లక్ష్యం






సింగపూర్ వెళ్లుతున్న సీఎం చంద్రబాబు బృందం

చంద్రబాబు వెంట లోకేశ్, నారాయణ, టీజీ భరత్

ఐదు రోజుల పాటు సింగపూర్ లో పర్యటన

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం (జులై 26) రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ పయనం అయ్యారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పి.నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా పెట్టుబడుల సాధన కోసం చంద్రబాబు బృందం సింగపూర్ లో 5 రోజుల పాటు పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, ఇండస్ట్రియలిస్టులతో భేటీ కానున్నారు. సింగపూర్ లో తెలుగు డయాస్పొరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి కూడా చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్, మలేషియా, ఇండోనేషియాలోని తెలుగు పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ నుంచి కూడా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. మిగతా..2లో

తెలంగాణలో భారీ నుంచి

## అతి భారీ వర్షాలు




ఆదిబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ




## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

# మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి.. వైఎస్ జగన్ ఆందోళన

## ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది

ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్

మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది

ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు

విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది

ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది

ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది




తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన.

కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారాయన. జీఎస్‌టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు.

ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్

ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది, మిగతా..2లో



SGST revenues growth comparison (Q1 FY 2025-26)

| Category | Particulars | First quarter of FY 2025-26 | First quarter of FY 2024-25 | Growth |
|---|---|---|---|---|
| A | GST revenues including share in CGST (Green portion) | 12,702.33 | 12,598.21 | 0.83% |
| B | Tax devolutions to the State | 13,231.26 | 11,311.45 | 16.97% |
| C | Tax devolutions apart from CGST (Yellow portion) | 8,443.00 | 6,999.40 | 20.62% |
| D | CGST (B)-(C) | 4,788.26 | 4,312.05 | 11.04% |
| E | GST revenues of the State Govt. (A)-(D) | 7,914.07 | 8,286.16 | -4.49% |

Source – CAG MKI

Note For the three months April, May and June, 2025, the TDP alliance Government has been making tall claims that during each of these months, the State Government received GST revenues that were very high and that after the introduction of GST regime, the revenues on account of GST received during these months were the highest.

However, the truth with respect to the above claim is now exposed. The figures released by the CAG for the first quarter of 2025-26, convey the real picture. The SGST revenues for the first quarter of this financial year have demonstrated a year-on-year contraction to the tune of 4.49%.

In CAG Monthly Key Indicators, CGST revenues that should be a part of State's share in union taxes are shown a part of GST revenues (purple portion). Share in CGST does not reflect consumption in the State or performance of the State on GST revenues front and has to be removed to arrive at the SGST figures.



Revenues growth during the first quarter of FY 2025-26

| Particulars | First three months of FY 2025-26 | First three months of FY 2024-25 | Growth |
|---|---|---|---|
| Goods & Services Tax (SGST & IGST) | 7,914.07 | 8,286.16 | -4.49% |
| Stamps & Registration | 2,661.18 | 1,819.32 | 46.27% |
| Land Revenue | 2.07 | 133.52 | -98.45% |
| Sales Tax | 4,364.86 | 4,437.53 | -1.64% |
| State Excise Duty | 4,055.07 | 3,672.46 | 10.42% |
| Other Taxes | 1,276.49 | 1,222.94 | 4.38% |
| State's own tax revenues | 20,273.74 | 19,571.93 | 3.59% |
| States Non-tax revenues | 1,269.28 | 1,247.66 | 1.73% |
| States own revenues | 21,543.02 | 20,819.59 | 3.47% |
| | | | |
| Funds from Central Government | 14,696.35 | 13,324.68 | 10.29% |
| Tax devolutions | 13,231.26 | 11,311.45 | 16.97% |
| Grants in aid from CG | 1,465.09 | 2,013.23 | -27.23% |
| | | | |
| Revenue Receipts | 36,239.37 | 34,144.27 | 6.14% |
| | | | |
| Debt | 37,093.98 | 32,084.28 | 15.61% |
| | | | |
| Total Receipts | 73,336.85 | 66,233.30 | 10.73% |

Source – CAG

The CAG uploaded the monthly key indicators for the year June 2025.

One would expect that owing to the lower revenue receipts during the financial year 2024-25, the revenues would demonstrate significant growth during FY 2025-26. However, the distressingly lower than expected growth during the first three months of FY 2025-26 clearly and unambiguously indicates an economic slowdown owing to the myopic policies and corrupt practices of the TDP alliance Government.

Goods and Service Tax and Sales Tax reflect consumption and the GST revenues and Sales Tax revenues were lower during the first three months of this Financial year when compared with the corresponding period last year, the performance during which was already subdued.

Receipts on account of stamps and registration have demonstrated a growth of 46.27%. However, this is owing to the fact that during the first three months of the previous financial year i.e. FY 2024-25, registration of property sales was very low owing to general elections to AP Legislative Assembly and Parliament. Therefore, there is no reason to cheer on this front.

With respect to excise revenues, the TDP alliance Government, privatized retail operations of liquor, increased number of shops, encouraged illegal belt shops and reintroduced illegal permit rooms. All these policy changes should have resulted in huge increase in liquor consumption and thereby excise revenues, however, the increase is only 10.42%. This growth could have been achieved even if all the policy changes were not carried out. This very clearly showcases the revenues leakage on account of the widespread corruption.

**Overall, the State's own revenues demonstrated a growth of only 3.47%.**

## 'దేశానికి రక్షణ కల్పించండి.. మీ సమస్యలతో మేం పోరాడుతాం'




నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్

'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' ప్రారంభం

## వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

కార్గిల్ అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు

కార్గిల్ యుద్ధం జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు




కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ట్వీట్

యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమన్న రాజ్‌నాథ్




## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు.. ప్రమాణ స్వీకారం

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం

ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్

## ఓఎస్డీల పరస్పర దాడి..?

కర్ణాటక భవన్‌లో సీఎం ప్రత్యేక అధికారి మోహన్ కుమార్, డిప్యూటీ సీఎం శివకుమార్ ఓఎస్డీ మధ్య ఘర్షణ



తనను షూతో కొట్టాడని శివకుమార్ ఓఎస్డీ ఆరోపణ

ఆంజనేయనే తనతో దురుసుగా ప్రవర్తించారని ముఖ్యమంత్రి ఓఎస్డీ ఆరోపణ

కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ఓఎస్డీలు ఇటీవల ఢిల్లీలో పరస్పరం దాడి చేసుకున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి మార్పు అంశం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిని అని సిద్ధరామయ్య చెబుతుండగా, కాంగ్రెస్ అధిష్ఠానం మిగతా..2లో




అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు: నారా లోకేశ్

గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్




## కార్గిల్ విజయ్ దివస్ ..

అమరవీరులకు వాయుసేన నివాళులు

కార్గిల్ విజయ్ దివస్ జరిగి సరిగ్గా ఈరోజుకు 26 ఏళ్లు

కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించిన భారత వాయుసేన

వీడియోను ఎక్స్ లో పోస్టు చేసిన వాయుసేన

# విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..
# నివారణకు సంచలన మార్గదర్శకాలు

ఢిల్లీ: దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్

"విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి" అని సుప్రీంకోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా "పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి" అని కోర్టు ఉద్ఘాటించింది.

కీలక మార్గదర్శకాల వివరాలు:

సుప్రీంకోర్టు జారీ చేసిన 15 మార్గదర్శకాలలో ముఖ్యమైనవి:

మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది. వివక్ష రహిత విధానం: విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఫిర్యాదుల కమిటీ: లైంగిక వేధింపులు,



ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక-సామాజిక మద్దతు అందించాలి. సెన్సిటైజేషన్ కార్యక్రమాలు: తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి. సూసైడ్ హెల్ప్‌లైన్: టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి.

వెల్‌నెస్ రికార్డులు: విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

ఎన్‌సీఆర్బీ డేటా ఆధారంగా..

ఈ మార్గదర్శకాలు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేయబడ్డాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్‌సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

### ఆంధ్రప్రదేశ్ కేసు నేపథ్యం

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది. సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

## థాయిలాండ్ తో ఘర్షణ... కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన కాంబోడియా

ఢిల్లీ: కంబోడియా మరియు థాయిలాండ్ మధ్య సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో కంబోడియా తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. కంబోడియా తక్షణ మరియు బేషరతు కాల్పుల విరమణను కోరుతోందని, దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం చూస్తోందని ఆ దేశ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘర్షణలు ప్రాథమికంగా ప్రెయా విహార్ మరియు ప్రసాత్ తా మ్యూన్ థామ్ దేవాలయాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి, ఇరు దేశాలు పరస్పరం రాకెట్లు మరియు ఫిరంగి దాడులు చేసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఈ ఘర్షణలపై చర్చ జరగ్గా... కంబోడియా విచక్షణారహిత మరియు అమానవీయ దాడులు చేసిందని థాయిలాండ్ ఆరోపించింది. అయితే, కంబోడియా రాయబారి థాయిలాండ్ వాదనను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము సంయమనం పాటిస్తున్నామని, దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని నొక్కి చెప్పారు. ఘర్షణల కారణంగా కంబోడియాలో ఎనిమిది మంది సైనికులతో సహా కనీసం 13 మంది మరణించారు. 35,000 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్ళవలసి వచ్చింది. థాయిలాండ్‌లో 15 మంది మరణించారు... 46 మంది గాయపడ్డారు. సరిహద్దు ప్రాంతాల నుంచి 138,000 మందికి పైగా ప్రజలను తరలించారు. మే నెలలో కంబోడియా సైనికుడు చంపబడిన తర్వాత చెలరేగిన ప్రస్తుత సంక్షోభం, సుదీర్ఘకాలంగా సాగుతున్న వివాదానికి కొనసాగింపు అని చెప్పాలి. 2008 మరియు 2011 మధ్య గతంలో కూడా ఘోరమైన ఘర్షణలు జరిగాయి. 11వ శతాబ్దపు ప్రెయా విహార్ హిందూ దేవాలయంపై కంబోడియా సార్వభౌమత్వాన్ని 1962 అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ధృవీకరించినప్పటికీ, అది వివాదానికి కేంద్ర బిందువుగా ఉంది.

## 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు. ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

### ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్
## ఓఎస్డీల పరస్పర దాడి..?

మొదటి పేజి తరువాయి



ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిని అని సిద్ధరామయ్య చెబుతుండగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఏం చెబితే అదే తనకు శిరోధార్యం అని డీకే శివకుమార్ చెబుతున్నారు. ఈ సమయంలో మరో కీలక విషయం వెలుగు చూసింది. ఇటీవల ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సిద్ధరామయ్య వద్ద ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మోహన్ కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు శివకుమార్ వద్ద పనిచేసే ఓఎస్డీ ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించారని, అందుకే అతడిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. మోహన్ కుమార్ గతంలోనూ పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ వెల్లడించారు. ఆంజనేయనే తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం ఓఎస్డీ మోహన్ కుమార్ ఆరోపిస్తున్నారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని కార్యాలయంలోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లుగా తెలుస్తోంది. ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ అంశం తన దృష్టికి రాలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక మాట్లాడుతానని తెలిపారు.

## మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి.. వైఎస్ జగన్ ఆందోళన

మొదటి పేజి తరువాయి




ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది, మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది, ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు. విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది, ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది, ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది, , పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి, గతేడాది త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది.. జీఎస్టీ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు తక్కువగా ఉన్నాయి, కొన్ని శాఖల్లో అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు ఉంది, రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి, కేంద్రం నుంచి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14 శాతం మాత్రమే పెరిగింది, అప్పులు మాత్రం మూడు నెలల్లో ఏకంగా.. 15.61శాతం వేగంతో పెరిగాయి, ఇది ఏపీపై ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. అలాగే.. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ అభిప్రాయపడ్డారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులపై చంద్రబాబు చేసిన తప్పుడు లెక్కల ప్రచారం(రూ.14 లక్షల కోట్లంటూ..) గురించి తెలిసిందే. అంతేకాదు.. ఆ సమయంలో ఏపీ మరో శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టారాయన. అయితే మొత్తంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.3,39,580 కోట్లు మాత్రమేనని కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇంకోవైపు.. ప్రతీ మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చేసుకున్న చంద్రబాబు, కేవలం 12 నెలల్లోనే 1,37,546 లక్షల కోట్ల అప్పు చేయడం విశేషం.

### బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా
## పెట్టుబడుల సాధనే లక్ష్యం

మొదటి పేజి తరువాయి



ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ నుంచి కూడా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి 1,500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ భారీ సదస్సుకు సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏపీ నిరుద్యోగ యువతకు దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. వివిధ దేశాల తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములను చేయడంపై చర్చించనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 కార్యాచరణలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. పలు దేశాలకు ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా ప్రణాళికలపై చర్చించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనలో భాగంగా... స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సందర్శించనున్నారు.

### రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు...
## భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ !

రష్యా-ఉక్రెయిన్: యూరోపియన్ యూనియన్ (ఈయూ) రష్యా చమురుపై విధించిన ఆంక్షలు భారతీయ షిప్పింగ్ కంపెనీలపైనా, భారతీయ నౌకా కెప్టెన్లపైనా ప్రభావం చూపుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ అనే షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ విభాగం ఈ ఆంక్షల వల్ల ప్రభావితమైంది. అంతేకాకుండా, క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ కెప్టెన్ అభినవ్ కమల్‌పై కూడా ఈ ఆంక్షలు దెబ్బ పడింది. రష్యా క్రూడ్ ఆయిల్ లేదా పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే నౌకలకు కెప్టెన్ అభినవ్ కమల్ మెటీరియల్, సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఈయూ ఆంక్షలు ఎదుర్కొన్న ఏకైక భారతీయ పౌరుడు ఆయనే. ఇక, ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ సంస్థ రష్యన్ వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొన్న నౌకలకు ఆశ్రయం కల్పించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ యూనియనేతర సంస్థలు ఇప్పటికీ ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్‌తో వ్యాపారం చేయగలిగినప్పటికీ, ప్రపంచ సముద్ర రంగం మరియు యూరోపియన్ యూనియన్‌ల మధ్య విస్తృత సంబంధాల కారణంగా కెప్టెన్ కమల్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ ఆంక్షల కారణంగా అతను ఈయూ అనుబంధ నౌకలకు సేవలను అందించడం లేదా స్వీకరించడం కుదరదు. ఈయూ ఆంక్షలు నయారా ఎనర్జీ లిమిటెడ్ అనే భారతీయ రిఫైనరీ కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపడం ప్రారంభించాయి. ఈ రిఫైనరీలో రష్యన్ సంస్థ రోస్‌నెఫ్ట్ కి 49.13 శాతం వాటా ఉంది. షిప్పింగ్ ఆపరేటర్లు నయారా ఎనర్జీతో ఉత్పత్తుల ఎగుమతులు మరియు ముడి చమురు దిగుమతులకు సహకరించడానికి వెనుకాడటంతో, కొన్ని రవాణాలు రద్దయ్యాయి. అయితే, భారతదేశం ఇతర దేశాలు విధించిన ఏకపక్ష ఆంక్షలను ఇప్పటికీ తిరస్కరిస్తోంది.

## రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు: కవిత

కుత్బుల్లాపూర్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు" అని కవిత అన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ .. అమరవీరులకు వాయుసేన నివాళులు

ఢిల్లీ: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే - జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించింది. భారత సైన్యం ఎదురుదాడికి పాక్ సైన్యం బెంబేలెత్తి తోకముడిచి పారిపోయింది. పాక్ సైన్యాన్ని తరిమికొట్టినట్లు జులై 26న భారత సైన్యం ప్రకటించింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

## 'దేశానికి రక్షణ కల్పించండి.. మీ సమస్యలతో మేం పోరాడుతాం'

ఢిల్లీ: భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనున్నారు. 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారతీయ సైనికులకు సాయం చేయనున్నారు. సొంత ఊళ్లకు దూరంగా దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, తమ కుటుంబ సభ్యులు కొన్నిసార్లు స్థానికంగా న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాంతో దేశం కోసం సుదూర ప్రాంతాల్లో పోరాడుతున్న సైనికులు స్వగ్రామాలకు రావడం కష్టంగా మారుతుంది. అలాంటివారికి, తమ కుటుంబ సభ్యులకు న్యాయసేవ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ సదస్సులో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకోవడం సైనికులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో సాయుధ దళాలు చేసిన త్యాగాలను చూసి తీవ్రంగా చలించిపోయానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. న్యాయవ్యవస్థ వారి శ్రేయస్సుకు మరింత ప్రత్యక్షంగా దోహదపడే మార్గాలను అన్వేషిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. సైనికులు విధుల్లో ఉన్నప్పుడు అపరిష్కృత ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఇతర చట్టపరమైన విషయాల నుంచి ఉపశమనం కలిగించేలా న్యాయసేవ అందిస్తారు. సైనికులు వృత్తిపరమైన కారణాలతో కోర్టుకు హాజరు కాలేకపోయినా, కోర్టులో కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించడానికి నల్సా రంగంలోకి దిగుతుంది. ఇండియన్ ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఇతర పారామిలటరీ బలగాలు దీని పరిధిలోకి వస్తారు. ప్యానెల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లకు సులభంగా అందుబాటులో ఉండేలా రాష్ట్రాల్లోని సైనిక్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేస్తారు. కేసు పురోగతిని పర్యవేక్షించడానికి, సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి వీరు తోడ్పాటు అందిస్తారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు: సీఎం రమేశ్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోందని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

హైదరాబాద్: తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు.. ప్రమాణ స్వీకారం

గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.

## అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు: నారా లోకేశ్

అమరావతి: సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. శనివారం గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

ఢిల్లీ: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన పరిస్థితుల్లో అసాధారణ ధైర్యసాహసాలు, దృఢ సంకల్పంతో పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నానని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. దేశం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇక, ఆదిబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, నిర్మల్, నిజామాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంతో ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## బలహీనవర్గాల వ్యతిరేకిని బీజేపీ అధ్యక్షుడిగా చేశారు

హైదరాబాద్: సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్..అని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు అవకాశాలను ఇచ్చింది. బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బీజేపీ.. కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది. ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్‌ని అకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారు. ఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం జరిగేలా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు. మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు...అని పొన్నం పేర్కొన్నారు. కరుడుగట్టిన బడుగు బలహీనవర్గాల వ్యతిరేకి రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడుని చేశారు. ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి. కిషన్‌రెడ్డి గారు ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్‌కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్యలకు ఇవ్వండి. వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి. ఆనాడు మండల్ కమిషన్ వస్తే కమండల్ తీసుకొచ్చారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు. మేము అడుగుతున్న దానికి బీజేపీ జవాబు చెప్పాలి. మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అంతర్గతంగా మేము అడుగుతాం. బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు హిందువులు , ముస్లింల పేరు మీద డైవర్షన్ లేకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉన్న దానిని ఆమోదింపజేయాలి. మీరు బిల్లు ఆమోదింపజేయగానే కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ సహకరించాలి..అని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

## నేదురుమల్లితో నెల్లూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ భేటీ



వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తో శనివారం నెల్లూరులోని నేదురుమల్లి నివాసంలో మాజీ మంత్రివర్యులు, నెల్లూరు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట



నాగేశ్వర రావు భేటీ అయ్యారు. అంతకుముందు తమ నివాసం కు విచ్చేసిన జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కాకుమూరి వెంకట్ నాగేశ్వరరావు ను నేదరుమల్లి శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు పార్టీ బలోపేతంకు తీసుకుంటున్న చర్యలు, బాబు షూరిటీ- మోసం గ్యారంటీ వంటి కార్యక్రమాల అమలు వంటి అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం, డక్కిలి మండల వైయస్సార్సీపీ అధ్యక్షులు చింతల శ్రీనివాసులురెడ్డి,నాయకులు దేవులపల్లి మాజీ సర్పంచ్ మదమాల నారాయణరెడ్డి మిట్టపాలెం కేసాని ప్రభాకర్ బాబు, యం మురళీకృష్ణ, కోలూరు బాలకృష్ణ , బండి రమేష్ రెడ్డి, వేణు నాయుడు, కోళ్లపూడి వేణు, వెలికల్లు మధు, మాధవయ్యపాలెం శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## కడప జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న
## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పివిఎన్ మాధవ్...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈనెల 27వ తారీఖున బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ కడప జిల్లాకు వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. ఈ సందర్భంగా వుట్టీ శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ పివిఎన్ మాధవ్ క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ఆంధ్ర ప్రదేశ్ లో బిజెపి అధికారం అనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క జిల్లా పర్యటన లో భాగంగా మొట్టమొదటగా కడప జిల్లా నుండి ప్రారంభిస్తున్నారు. శ్రీ మాధవ్ శనివారం రాత్రి కడప నగరానికి చేరుకొని ఉదయాన్నే జిల్లా పార్టీ షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఉదయం 10 గంటలకు కడప నగరంలోని వై జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరి వయా అప్సర థియేటర్ మీదుగా రాజంపేట రోడ్డులోని ఆదిత్య కల్యాణ మండపం వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం అశేష జనవాహిని, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా వెళ్తారు. ఆదిత్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు రాష్ట్రంలో బిజెపిని ఏ విధంగా అధికారంలోకి తేవాలి అనే అంశంపై సంపూర్ణమైన అవగాహన కలిగించి కార్యకర్తలకు కూడా భరోసా కల్పిస్తారు.



నూతన అధ్యక్షుడు శ్రీ పివిఎన్ మాధవ్ కార్యకర్తల యోగా క్షేమాలపై కూడా ప్రత్యేకమైన దృష్టి సారించి కార్యకర్తల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ అభివృద్ధి అనే విధంగా ప్రణాళిక రూపొందించి భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేయబోతున్నారని ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. జిల్లాలోని మేధావులు, భారతీయ జనతా పార్టీ సానుభూతిపరులు ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులు అందరూ కలసి "మేము సైతం బీజేపీ అభివృద్ధికి" అనే నినాదంతో శ్రీ పివిఎన్ మాధవ్ గారి సభకు వచ్చి మద్దతు తెలపాలని ఉట్టి శ్రీనివాసులు పిలుపునిచ్చాడు.

## గ్రంథాలయానికి స్థలం కేటాయిస్తా అని
## హామీ ఇచ్చిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి



బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ పట్టణానికి ప్రభుత్వ గ్రంథాలయం కొరకు సొంత భవనం మంజూరు చేయించుట కొరకు బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ గారికి అలాగే బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త అయినటువంటి కె. రితిష్ రెడ్డి గారికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ మహబూబ్ బాషా బిగ్ బాస్... మరియు తెలుగుదేశం పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్ఎం భాష మరియు.. బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఎస్.ఏ. సత్తార్ తదితరులు పాల్గొన్నారు.. ఈ విషయంపై స్పందించిన రితీష్ రెడ్డి తగు విషయమై గోపవరం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి గారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది.. సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

## రేకలకుంట పంచాయతీలోని గ్రామాలలో
## నూతన వీధిలైట్లు ఏర్పాటు..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో రేకలకుంట పంచాయతీలోని చీకటి వారి పల్లె,బాగాదుపల్లె, గొల్లపల్లి, వాంపల్లి చెరువు, టి రామాపురం, డి అగ్రహారం, గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో ఈరోజు నూతన వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పుటాల శివ యాదవ్,నాగిపోగు సుధాకర్, ఓబయ్య,లక్ష్మీనరసయ్య, పోలయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జూలై 26 (శుభోదయం న్యూస్): పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని శనివారం ఏలూరు జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖా అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాఖా ఎస్.ఈ కె. విజయరత్నం, ఈ.ఈ వై.వి. కృష్ణబాబూజీ, డి.ఈ సి.హెచ్. హరికృష్ణ పాల్గొన్నారు. అధికారులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఏడుమండలాల్లో రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలి. అనుసంధాన రహదారుల అభివృద్ధికి వేగం పెంచాలి," అని అధికారులకు సూచించారు. ప్రజా అవసరాల దృష్ట్యా అవసరమైన ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## పీ4 బంగారు కుటుంబాలకు చేయూత నిచ్చేందుకు
# మార్గదర్శిలు ముందుకు రావాలి

జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జూలై 26 (శుభోదయం న్యూస్): స్థానిక పవర్ పేట వినాయక గుడివద్ద శనివారం 23, 24 వార్డు సచివాలయాలకు సంబంధించి వార్డు సచివాలయం ప్రాంగణం లో పీ4 బంగారు కుటుంబాలు మార్గదర్శకులు సదస్సులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న మన ఆంధ్రప్రదేశ్, పీ4 కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వేయాలని కోరారు. పీ4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 లక్షలు, ఏలూరు జిల్లాలో 75 వేల బంగారు కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకుని బంగారు దత్తత తీసుకునే కార్యక్రమాలు వేగవంతంగా జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గంలో కుప్పంలో 250 మంది బంగారు కుటుంబాలను తొలి దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానికి ప్రజా ప్రతినిధులు,ధనికులు, పారిశ్రామిక వేత్తలు, భూసాములు వ్యాపారస్తులు, ఏన్నారైలు,ఉన్నతమైన ఉద్యోగులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునుటకు ముందుకు రావాలని కోరారు. 23,24 వార్డులలో 194 మందిని సర్వేచేసి బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ జాబితాలు వార్డ్ సచివాలయాలో పరిశీలన కోసం ప్రదర్శించడం జరుగు తుందని, బంగారు కుటుంబాలకు అర్హులా కాదా తెలుసు కోవచ్చునని, ఇంకా కొన్ని బంగారు కుటుంబాలు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొద్దుపరుస్తామని స్పష్టం చేశారు.

ఈ వార్డులలో 37 మార్గదర్శకులుగా, 22 మంది సచివాలయం ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టరు అభినందించారు. మొదటి పీ4 వార్డులు గ్రామ సభలకు కార్యక్రమం




హాజరు అవుతున్నానని నేనుకూడ కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, చదువుకుంటున్న పిల్లలు,ఏ ఆధారం లేని పెద్దలు,మధ్య వయసులో ఉండి ఆర్థికంగా వెసులుబాటు లేని కుటుంబాలను మొదటి ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవడం జరుగు తుందన్నారు. పీ4 కార్యక్రమం పూర్తిస్థాయి అమలుకు సమస్యలు,సలహాలు, సూచనలు తెలియజెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు కుటుంబాలు తమ అభిప్రాయాలను వివరించారు.బి.లోహిత మాట్లాడుతూ పీ 4 కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న అద్భుతమైన కార్యక్రమం అని నేను ఆర్థిక పరిస్థితుల వలన మధ్యలో డిగ్రీ చదువును మానివేసానని,మార్గదర్శకులు మా కుటుంబాన్ని దత్తత తీసుకుని నా చదువును కొనసాగించుటకు ముందుకు రావడం జీవితంలో మరుపురాని సంఘటన అని ఆనందం వ్యక్తం చేశారు,ప్రగడ సత్యవతి మా కుటుంబంలో ఇద్దరు నివసిస్తున్నామని పెన్షన్ వస్తుంది,రేషన్ కార్డు ఉంది మాకు గృహం లేదు మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్ పెదబాబు, ప్రత్యేక అధికారి కె.పంకజ్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, ఇన్చార్జి తహశీల్దారు కె.గాయత్రిదేవి, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, వార్డు సచివాలయ ఉద్యోగులు, నగరపాలక సంస్థ సిబ్బంది,మాజీ కార్పొరేటర్, 34 వార్డు ఇంచార్చి దాకారపు రాజేశ్వరరావు, 33 వార్డు ఇంచార్చి కిలారుశెట్టి సంధ్యా శ్రీలక్ష్మి,మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా రహదారులు

### ఇబ్బందులు పడుతున్న ప్రయానికులు



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): చింతలపూడి నియోజకవర్గంలో ఏజెన్సీ ముఖద్వారమైన జంగారెడ్డి గూడెం మండలంలోని రోడ్ల పరిస్థితి గురించి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందువల్ల రోడ్లు చాలాచోట్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని వాస్తవికంగా మీడియాలో పలు వార్తలు వచ్చాయి. ప్రధాన రహదారులు, ముఖ్యంగా మసీద్ సెంటర్ నుండి బస్టాండ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి, తుఫానులు, వర్షాలు పడి మరింత దెబ్బతిన్నాయి. ప్రతి రోజూ పర్యవేక్షించాల్సిన అధికారులు కానరాకపోవడం, మరమ్మత్తులు వాయిదా పడటం వల్ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షకాలంలో రోడ్లు పూర్తిగా గోతుల మయంగా మారి ప్రమాదాలకు దారితీసాయి. దీనిపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఆర్ అండ్ బి ఉపరితల భూములను కూడా కొందరు ఆక్రమించడం, అధికారుల చర్యలలో లోపం కారణంగా జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మీడియా ప్రచారం ఉన్నా, అధికారక చర్య గురించి స్పష్టమైన సమాచారం కనిపించలేదు. కొత్తగా ఏలూరు - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభమైనా, కార్యాచరణ పూర్తిగా నెమ్మదిగా నమోదవుతోంది. పనులు పూర్తయితే రాకపోకలు సులభంగా మారుతాయని అధికారులు చెబుతున్నారు. చింతలపూడి శాసనసభ్యుల చొరవ తీసుకుని కాస్త మట్టైనా పోస్తారు ఏమో అని జంగారెడ్డిగూడెం రూరల్ మరియు అర్బన్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## కాలనీవాసులకు అండగా ఉంటాం

### మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మ, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జులై 26 (శుభోదయం న్యూస్): ఈరోజు జంగారెడ్డిగూడెం సుబ్బంపేట సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న రోడ్డు ప్రక్కన గల కాలనీవాసుల ఆహ్వానం మేరకు జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు జెట్టిగురునాధరావు కాలనీవాసులను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొనగా వారు ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నామని మా ఇళ్లకు కరెంటు బిల్లులు, మున్సిపల్ కొళాయి బిల్లులు, ఇంటి పనులు కలిగి ఉన్నామని సడన్గా మమ్మల్ని ఇప్పుడు ఇల్లు ఖాళీ చేయవలసిందిగా కొంతమంది ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేస్తున్నారని వారు వివరించారు. పై విషయమై మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి మీరందరూ అధైర్య పడద్దని మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు. జెట్టి గురునాధరావు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ దేవుని మన్యంలో స్థలాలు నిలుపు చేయుట ఎవరి వల్ల కాదని ఒకవేళ అలాంటి మాటలు ఎవరైనా చెప్పిన నమ్మవద్దని మీ విషయమై ప్రభుత్వం దృష్టికి మేము తీసుకెళ్తామని మీకు ప్రత్యామ్నాయంగా వేరొక చోట ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, దేవస్థానం ప్రభుత్వం వారు మీకు కొంత సమయం ఇవ్వాలని ఆయన కోరారు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని మీ కష్టాల్లో మీ వెన్నంటే ఉంటామని ఆయన తెలియజేశారు. వారిని పరామర్శించిన వారిలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్పూరం గుప్త, మునిసిపల్ వైస్ ఛైర్మన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్ పి పి ఎన్ చంద్రరావు, బత్తిన చిన్న, చింత అనిల్, సంకు సురేష్, కాసర బన్నీ, వెంప ఐ జి., వీరవల్లి సోమేశ్వరరావు, జ్ఞాని, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్ -జూలై 26 (శుభోదయం న్యూస్): చింతలపూడి నియోజకవర్గంలో ఏజెన్సీ ముఖద్వారమైన జంగారెడ్డి గూడెం మండలంలోని రోడ్ల పరిస్థితి గురించి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందువల్ల రోడ్లు చాలాచోట్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని వాస్తవికంగా మీడియాలో పలు వార్తలు వచ్చాయి.ప్రధాన రహదారులు, ముఖ్యంగా మసీద్ సెంటర్ నుండి బస్టాండ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి, తుఫానులు, వర్షాలు పడి మరింత దెబ్బతిన్నాయి. ప్రతి రోజూ పర్యవేక్షించాల్సిన అధికారులు కానరాకపోవడం, మరమ్మత్తులు వాయిదా పడటం వల్ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వర్షకాలంలో రోడ్లు పూర్తిగా గోతుల మయంగా మారి ప్రమాదాలకు దారితీసాయి. దీనిపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఆర్ అండ్ బి ఉపరితల భూములను కూడా కొందరు ఆక్రమించడం, అధికారుల చర్యలలో లోపం కారణంగా జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మీడియా ప్రచారం ఉన్నా, అధికారక చర్య గురించి స్పష్టమైన సమాచారం కనిపించలేదు.

కొత్తగా ఏలూరు-జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభమైనా, కార్యాచరణ పూర్తిగా నెమ్మదిగా నమోదవుతోంది. పనులు పూర్తయితే రాకపోకలు సులభంగా మారుతాయని అధికారులు చెబుతున్నారు. చింతలపూడి శాసనసభ్యుల చొరవ తీసుకుని కాస్త మట్టైనా పోస్తారు ఏమో అని జంగారెడ్డిగూడెం రూరల్ మరియు అర్బన్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఇల్లు తొలగింపు విషయంలో సమయం ఇప్పించండి



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇన్చార్జ్ -జూలై 26 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం సీతారామస్వామి వారి దేవస్థానం భూముల్లో ఇల్లు నిర్మించుకున్న బాధితులు శనివారం ఎమ్మెల్యేని కలిశారు.

జంగారెడ్డిగూడెం ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సీతారామ స్వామి వారి దేవస్థానం భూముల్లో నివాసం ఉంటున్న బాధితులు శనివారం చింతలపూడి శాసనసభ్యులను ఆశ్రయించారు జెసిబి యంత్రాలతో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇల్లు తొలగించడానికి దేవాదాయ శాఖ అధికారులు వచ్చారని అలా తొలగిస్తే ప్రస్తుతం నివాసముంటున్న అందరం రోడ్డుపై పడతామని. వాటిని తొలగించకుండా నిలుపుదల చేయాలని శాసనసభ్యులకు వినతి పత్రం అందజేసిన బాధితులు. వెంటనే స్పందించిన చింతలపూడి శాసనసభ్యులు దేవదయ శాఖ అధికారులతో చర్చలు జరుపుతానని వారికి హామీ ఇచ్చారు.

## భక్తుల గోవింద నామ స్మరణలతో
## పులకించిన పారిజాత గిరి ప్రదక్షణ మార్గం



జంగారెడ్డిగూడెం - డివిజన్ ఇంచార్జి -జులై 26 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పారిజాత గిరి కొండ చుట్టూ నిర్మించిన



ప్రదక్షణ మార్గమును శ్రీ శ్రీ శ్రీ త్రిదండిఅహోబిల రామానుజ జీయర్ స్వామి వారు ఈరోజు విశేష భక్త జన సందోహ గోవింద నామస్మరణల మధ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రొంగ రోషన్ కుమార్ మరియు ఈ గిరి ప్రదక్షణ మార్గమునకు ఆర్థిక సహకారం అందజేసిన మాజీ పార్లమెంటు సభ్యులు లైలా గ్రూప్ అధినేత గోకరాజు గంగరాజు మరియు పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు తదితర ప్రముఖులు, గోకుల తిరుమల పారిజాత గిరి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరిచర్ల జగపతి రాజు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తుల

## మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇన్చార్జ్- జూలై 24 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామములో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయమువద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేకసేవ సందర్భముగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. పంగిడిగూడెం నకు బాలత్రిపురసుందరి భజన మండలి వారు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. సదరు కార్యక్రమములలో పలువురు భక్తులు పాల్గొన్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 95,299/-లు సమకూరినది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్టీనే ఉంచాలని హైకోర్టు ఉత్తర్వులు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ పదవిపై జీవో అర్టీ 593 ఎపిహైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది, యర్రగొండపాలెం ఏయంసి చైర్మన్ పదవి ఎస్టీకి కేటాయిస్తూ గతంలో జిల్లా కలెక్టరు జీవో 77 ను జారీ చెసారు, అయితే అగ్రికల్చరల్ మార్కెట్ శాఖ డైరెక్టర్ భారత రాజ్యంగ నిబందనకు విరుద్దంగా ఓసీ సామాజీక వర్గానికి చైర్మన్ పదవి ఇవ్వలని ప్రతిపాదన పంపారు, ప్రభుత్వం అందుకు సమ్మతించి ఓసీ జనరల్ అంటు అదేశాలు జారీ చెయడంతో ఇక్కడి పార్టీ ఇంచార్జ్ ఓసీసామాజీక వర్గానికిచెందిన చెకూరి సుబ్బారావు పేరును ప్రతిపాదించి అదిష్టానానిపంపించారు. ప్రభుత్వం యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ గా ఓసీ అభ్యర్ధిఅయిన చెకూరిసుబ్బారావు ను నియమిస్తు జివో 593 జారీచేసింది. దీంతో ఇక్కడి దలిత నాయకుడు అయిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పూర్వపు కార్యాదర్శి అరె,రమణయ్య ప్రభుత్వం విడుదల చెసిన 593 జీవోను సవాలుచెస్తూ ఎపీ హైకోర్టును అశ్రయించి పిటిషన్ దాఖలు చెసారు, హైకోర్టులో వాదనల విన్న న్యాయమూర్తి రూల్ అఫ్ రిజర్వెషన్ ఖచ్చితంగా అమలు చెయాలని అదేశాలను ఇచ్చారు. దీంతో మరోమారు ఓసీ జనరల్ నుంచి ఎస్టీగా యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ మారిందనే చర్చ సాగుతుంది.

## ప్రజల సమస్యలు పరిష్కరించిన చిన్న తూము చైర్మన్ కొర్రపాటి సురేంద్ర...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో సాగు చేసే కాలువలు పూడికతో పూర్తిగా పూడిపోవడం వల్ల రైతులు సమస్యలతో సతమతమవుతున్నారు.. దీనికి గమనించిన చిన్న తుమ్ము చైర్మన్ కొర్రపాటి సురేంద్ర అధికారులతో స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులకు న్యాయం చేయాలని కొర్రపాటి సురేంద్ర కాలువల దగ్గర ఉన్న పూడికను తక్షణమే తొలగించడం జరిగింది.. అక్కడి రైతులు చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వెంకటసుబ్బయ్య శీను మొదలైన వారు పాల్గొన్నారు.

## గర్భవతులకు పౌష్టికహారం అందజేసిన సత్యన్న సేన బికొక్కంటిక్రాస్



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సత్యన్న సేన సభ్యుల అధ్వర్యంలో ఈరోజు ఎనిమిది మంది గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యన్న సేన సభ్యులు మాట్లాడుతూ కరోనా సమయంలో తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌష్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం(మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి ఈ నెలతో మూడు సంవత్సరాలు నుండి గర్భిణీ స్త్రీ లకు పౌష్టికహారం అందజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి గొప్పగా మూడు సంవత్సరాలు నుండి విజయంతగా ఈ కార్యక్రమం ముందరుండి నడిపిస్తున్న సత్యన్న సేన సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలియ జేశారు. ఇంతటి బ్రహుత్తరకార్యక్రమం నిర్వహించి, మాకు,మరియు మాకు పుట్టబోయే బిడ్డలకు మంచి పౌష్టికహారం అందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి, మరియు సత్యన్నసేన టీం సభ్యులకు, గర్భవతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ (రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి)గారికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సత్యన్న సేన టీం సభ్యులు స%శీ%కు వెంకటరమణ, విశ్వనాథ్ , సీనప్ప మరియు గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు మరియు బోధనేతర కార్యక్రమాల నుంచి విముక్తి కల్పించాలి:యూటీఎఫ్





నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): జీతాల సమస్య పరిష్కారం చేయాలని, బోధనేతర కార్యక్ర మాల బారం తగ్గించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా డీఈఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి యూటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పీవీ ప్రసాద్,జె.సుధా కర్ మాట్లాడుతూ .బదిలీలు పూర్తి అయి రెండు నెలలు అ య్యిందని,ఇప్పటికీ క్యాడర్ స్ట్రెంత్ సమస్య,పొజిషన్ ఐడి ల సమస్య పరిష్కారం కాలేదని అధికారులు జీతాల సమస్య పట్ల దృష్టి పెట్టడం లేదని వారు ఆరోపించారు.మరొక పక్క పాఠశాలల్లో బోధన కొనసాగడం లేదని,నిరంతరం బోధ నేతర కార్యక్రమాల బారం ఉపాధ్యా యులపైన అధికారులు మోపుతున్నారని వారు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బ్యాగులు,యూనిఫాము,బూట్లు,బెల్టులు, పుస్తకాలు,తల్లికి వందనం ఇస్తున్నారు.రెండో వైపున ఉపాధ్యాయులను పాఠాలు చెప్ప నివ్వడం లేదు.ప్రభుత్వ పాఠ శాలల పట్ల అధికారుల చిన్నచూపు, సవతి తల్లి ప్రేమ బయటపడుతు న్నాయని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరింత బల హీనం కావాలని అధికారుల చర్యలు ఉంటు న్నాయని వారు అన్నారు. అధికారు ల నిరంకుశ వైఖరిని ఖండిస్తూ, నిరసనగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నా మని,భవిష్య త్తులో మరింత బలమైన పోరా టాలు చేస్తామని,ప్రభుత్వ పాఠ శాలలను కాపాడుకుంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్, రామకృష్ణుడు,కాసిం, నరసింహారెడ్డి, అరవిందు కుమార్,గోపాల్,రమణ, రామకృష్ణారెడ్డి, ప్రేమకాంత్,బాల స్వామి,శికామణి జాన్సన్, శివశంకర్,వెంక టేశ్వర్లు,పాల్గొన్నారు.

## "ఫ్యామిలీ డాక్టర్" కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా కుష్టు నియంత్రణ అధికారి



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంకోవూరుపల్లిప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని విశ్వనాథరావుపేటవిలేజ్ హెల్త్ క్లినిక్ నందుశనివారం నిర్వహించిన"ఫ్యామిలీడాక్టర్" కార్యక్రమాన్నిజిల్లాకుష్టు, క్షయ నియంత్రణఅధికారిడాక్టర్ ఖాజావలి ఆకస్మికతనిఖీచేశాడు. అనంతరం కోవూరుపల్లిప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రికార్డులను పరిశీలించివైద్యులకు,సిబ్బందికి తగుసూచనలుచేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ దేశంలోక్షయవ్యాధిని నిర్మూలించాలన్నలక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జూన్2వతేదీనుండి ముక్తిభారత్అభియాన్ పేరిట ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహిస్తుందని, దానిలోభాగంగా జిల్లాఆరోగ్యశాఖ, క్షయనివారణ విభాగం ఆధ్వర్యంలోక్షయవ్యాధి బాధితులు,అనుమానితులు, దీర్ఘకాలికవ్యాధులుఉన్నవారి వివరాలనుసేకరించిఅవసరమైన వైద్యసహాయం అందించనుందన్నారు.పై కార్యక్రమంలోకోవూరుపల్లి వైద్యులుడాక్టర్ రామకృష్ణ, జిహారిక,నిత్యప్రశాంతి, పి.హెచ్.ఎన్ పద్మావతి,హెల్త్ సూపర్వైజర్ వసంత, ఎంపీహెచ్ఈఓ కృష్ణమూర్తి తదితరులుపాల్గొన్నారు.

## పశు వైద్యశాలలో గుట్టల గుట్టలుగా మందుల నిల్వలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండల కేంద్రంవిశ్వనాధరావుపేట లోనిపశు వైద్యశాలలో శనివారం ఒక్కసారిగా మందుల నిల్వలు గుట్టలుగుట్టలుగా దర్శనమిచ్చాయి.ఎంతోకాలంగా గ్రామీణప్రాంతాలలోని పశు పోషకులుఅవసరమైనమందులు దొరకకవేలాదిరూపాయలు వెచ్చించి కొనుగోలుచేస్తూ, అనేక అవస్తలు పడుతున్నతరుణంలో ప్రజలకుపంపిణీచేయాల్సిన మందులు ప్రభుత్వవైద్యశాలలో గుట్టలగుట్టలగా దర్శనంఇవ్వడం పట్లపలువురుఆశ్చర్యంవ్యక్తం చేస్తున్నారు. మందులన్నీమనుగడ లోనివా? లేకకాలంచెల్లినవా?అనే అనుమానంతో పరిశీలించడానికి వెళ్లినమీడియాపై పశువైద్యుడు గౌతమ్ఆగ్రహంవ్యక్తంచేశాడు.తనవైద్యశాలలోని మందులుపరిశీలించడానికిమీరు ఎవరని, ఉన్నతాధికారుల ఆదేశాలుఉన్నాయా?అని ప్రశ్నించాడు. త్వరలోనేగ్రామాలలో క్యాంపులునిర్వహించినిల్వఉన్న మందులన్నీపంపిణీ చేస్తామన్నారు.

## బోగోలు గ్రామ పంచాయతీ బిల్లు కలెక్టర్ తాత్కాలిక తొలగింపు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు గ్రామపంచాయతీలోగత15 సంవత్సరాలుగాబిల్ కలెక్టరుగా తాత్కాలికప్రాతిపదికన పనిచేస్తున్నదేవరపల్లిమనోహర్ 626రూపాయలఅవినీతికి పాల్పడ్డాడని,ఆకారణంగా విధులనుండి తాత్కాలికంగా తొలగిస్తున్నామనిబోగోలు గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ శనివారంఒక ప్రకటనలోతెలిపారు.అయితే బోగోలుకార్యదర్శిజహీర్, తాత్కాలికబిల్లు కలెక్టరుమనోహర్ పైగతంలో వచ్చినఅవినీతిఆరోపణలపైజిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు బుదవారం కావలి డివిజన్ లెవెల్ పంచాయితీ అధికారి విచారణ జరిపిన విషయం తెలిసిందే.అందుకు సంబంధించి ఉన్నతాధికారుల ఉత్తర్వులువెలువడకముందేశనివారం కార్యదర్శిచేసినప్రకటనసర్వత్ర చర్చనీయాంశంగామారింది. ఈ విషయమైకార్యదర్శి మాట్లాడుతూ బోగోలుపంచాయతీలో ఇంతవరకుతాత్కాలికబిల్లు కలెక్టర్లుగాపనిచేస్తున్నఇరువురిపై అవినీతి ఆరోపణలురావడంతో వారినితాత్కాలికంగావిధుల నుండితొలగించామని,ఇకమీదట గ్రామప్రజలుఎవ్వరూవారికి ఎలాంటిచెల్లింపులు చేయవద్దని, ప్రభుత్వంనియమించినబిల్లు కలెక్టరు పులివర్తి విష్ణుసాయికిగాని తనకుగానినేరుగాచెల్లింపులు చేయాలనితెలిపారు.

## శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి మొదటి శ్రావణ శనివారం పూజ కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట



తనకల్లు, మండలం రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): శ్రావణ ఉత్సవాలలో భాగంగా నల్లచెరువు మండలం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయస్వామి వారి మొదటి శ్రావణ శనివారం లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.వి.పవన్ కుమార్ రెడ్డి దంపతులు,నల్లచెరువు మండల నాయకులు మరియు భక్తులు పెద్దయెత్తున పాల్గొనడం జరిగింది.

## పలువురిపై కేసులు నమోదు





ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం పరిధిలో జిల్లా ఉపరవాణా అధికారి ఆదేశాల మేరకు ఫిట్నెస్ మరియు టాక్స్ లేని మరియు వాహనల పైన మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు స్పెసల్ డ్రైవింగ్ నిర్వహించడం జరిగింది, ఈ డ్రైవ్ లో ఒక ,%ూా01ఔ%7273 అశోక్ లేయలాండ్ డీసీఎం 110430/- రెండు %ూా39ఖజీ4710,ూా39ు౧% 5842,ఆపే ఫిగ్గో వాటర్ పాలంట్ ఆటోస్ వాహనాలను పట్టుకొని సిజ్ చేసీ 11000/-జరిమానా విధించారు, అనంతరం ఆ వాహనాలను యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో వప్పజెప్పారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్ పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ వాహనము నడుపువారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అదేవిధంగా పలు సూచనలను చేసారు కారు నడుపు వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పట్టుకోవాలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని మైనర్స్ కి తల్లిదండ్రులు వాహనం ఇవ్వకూడదని హెచ్చరికలు చెసారు.

## పసుపు వర్షంలో తడిసిన దోర్నాల

### వేలాది జనసంద్రం నడుమ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాలలో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, నేతలు దోర్నాల పట్టణంలోని ఎన్టీఆర్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, కూటమి నేతల మధ్య ఆనందోత్సాహం నడుమ వేడుకలా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చెక్ పోస్ట్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ తో కూటమి శ్రేణులు వెళ్లారు. అనంతరం ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, బి వి ఎన్ విజయ్ కుమార్, ఉగ్ర



నరసింహారెడ్డి, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం, ఎఎంసీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## సైదాపురం మండలంలో ఉద్రిక్తత





నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండలంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మొలకలు పండ్ల రెవెన్యూ పరిధిలో 793 సర్వే భూమిలో శనివారం ఉద్రిక్తత ఏర్పడింది. 20 ఏళ్లుగా సాగు చేస్తున్న 114.70 ఎకరాల ప్రభుత్వ భూమిలో గిరిజన రైతులకు అడ్డంకులు కలిగాయి టిడిపి నేతలు పల్లేటి వెంకటేశ్వర్ల నాయుడు, హర్ష చౌదరి పిటిషన్ ద్వారా ఒత్తిడి చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు నోటీసులు పంపారు. సర్వే భూమిలో పోలీసులు భారీగా



మోహరించారు. చేతికొచ్చిన నిమ్మ తోటలను జెసిబితో తొలగించారు. అడ్డువచ్చిన గిరిజనులను బలవంతంగా అధికారులు తరిమికొట్టారు. నిమ్మ చెట్లు తీసేయొద్దని రైతులు విన్నవించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించారు. భయం కలిగించే విధంగా పోలీసులు ప్రవర్తించారు. పొలాల వద్ద భారీ సంఖ్యలో గిరిజన రైతులు నిరసన చేపట్టారు. గిరిజనులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గిరిజనులు,రెవెన్యూ, పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

## తమ భూములు రక్షించుకునేందుకు యానాదులు ధర్నా



నెల్లూరు జిల్లా ప్రతినిధి – శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): ఈరోజు తమ భూములను రక్షించుకునేందుకు యానాదులు, ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం గద్దల తిప్ప ప్రాంతంలో తమ భూములను కాపాడుకునేందుకు రెవెన్యూ సిబ్బంది మరియు పోలీసు యంత్రాంగం తో పోరాడినారు. యానాదుల సంక్షేమ సంఘం, నాయకులు ఎదుట విలపించిన కమ్మవారిపల్లి యానాదులు. సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ కమ్మవారిపలి గ్రామంలో అనేక సంవత్సరాలుగా యానాదులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించేందుకు సైదాపురం రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తూ యానాదులకు పదేపదే నోటీసులు పంపుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక కాలనీవాసులు యానాదుల సంక్షేమ సంఘం దృష్టికి తీసుకురాగా ఈరోజు యానాదుల సంక్షేమ సంఘం, బృందం ఆ గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి అనంతరం వారి భూముల దగ్గర రెవెన్యూ సిబ్బందితో మరియు పోలీసులతో మా భూములు లాక్కుంటే ఆత్మహత్య చేసుకుంటామని అక్కడ తీవ్ర యుద్ధ వాతావరణం నెలకొంది.

## ప్రకాశం జిల్లా బీసీ సోదరులారా మేల్కొనండి

### బీసీ జాతుల కోసం పోరాడండి

### ధరణికోట లక్ష్మీనారాయణ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఏపీ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్




ఒంగోలు, (శుభోదయం న్యూస్): బీసీ సోదరులారా..ప్రకాశం జిల్లాలో ఒంగోలు పట్టణంలో గత 30 సంవత్సరాల నుంచి బీసీ జాతి విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి 30 సంవత్సరాల నుంచి ఇబ్బందులు లేకుండా మై కేబుల్ నడుపుకుంటున్న ఆ వ్యక్తికి అధికార పార్టీ కబంధహస్తాల్లో తన మై కేబుల్ కబ్జాకి గురై సంవత్సరం నుంచి ఇబ్బంది పడుతున్న కే.విశ్వసేన్ గారికి అండగా నిలబడదాం.. అధికార పార్టీ అహంకారాన్ని దించుదాం రండి.. నేడు ఉదయం 10 గంటలకు ఒంగోలు టౌన్ ఎల్.బి.జీ భవన్ జరుగు అఖిలపక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని ధరణికోట లక్ష్మీనారాయణ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఏపీ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పిలుపునిచ్చారు.

## వాకమల్లవారిపాలెం ఆదర్శ పాఠశాలలో ఘనంగాఆత్మీయ వీడ్కోలు సభ



లింగసముద్రం, మండల్ రిపోర్టర్ – కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం వాకములవారిపాలెం ఆదర్శ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలు పనిచేసిన కట్టా సునీత కి బదిలీపై వెళుతుండగా ఆమెను ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థిని విద్యార్థులు శాలువాలతోనే మరియు గిఫ్ట్ లతోను సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కె.ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం యు మాధవరావు మరియు మొగిలిచర్ల హెచ్ఎం సూర్యప్రకాష్ రావు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ లక్ష్మీకాంతరెడ్డిని..... శాలువతో సన్మానించిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన సేవలు విశిష్టంగా నిలవాలని ఆకాంక్షించారు..ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ, బీరప్ప, జైపాల్ రెడ్డి, నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీడని వానలతో జాగ్రత్త : ఎస్సై శ్రీనివాస్ గౌడ్



పాపన్నపేట జూలై 26 (శుభోదయం న్యూస్): వీడని వానలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మంజీరా నదికి వరదలు వస్తున్నందున పశువుల, కాపరులు, రైతులు, కూలీలు, ఇతరు లెవరు అటు వైపు వెళ్ళొద్దన్నారు. మస్త్య కారులు చేపల వేటకు వెళ్ల వద్దని చెప్పారు.వర్షం పడే సమయం లో విద్యుత్ స్తంభాల క్రింద నిలబడో ద్దని, కరెంట్ వైర్లు ముట్టు కోవద్దని సూచించారు. వ్యవసాయ దారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా, స్టార్టర్ డబ్బులు, కేబుల్, సర్వీస్ వైర్లు ముట్టు కోవద్దని చెప్పారు.శిథిల మైన ఇళ్లలో ఉండొద్దన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా వెంటనే 100 నెంబర్ కు గానీ, పోలీస్ స్టేషన్ గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

## 26వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘన నివాళి





జహీరాబాద్, శుభోదయం న్యూస్: నియోజకవర్గంలోని ఎక్స్ సర్వీస్ మెన్ అందరూ కలిసి జూలై 26న అమర్ జవాన్ స్టాచ్యూ వద్ద సమావేశమై, దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు మౌన ప్రణామం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశానికి సేవలందించిన సైనికుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, జైహింద్... జై భారత్ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.

## అనంతగిరి మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



అనంతగిరి, జూలై 26 (శుభోదయం న్యూస్): అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియను ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండలంలో అర్హులైన 656 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు.అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 522 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు.మండలంలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని,ఆధార్ కార్డు,కరెంట్



కనెక్షన్,ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు,ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని ఆర్డీవో స్పష్టం చేశారు.రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకట నగేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య,బాబు నాయక్,కృష్ణా నాయక్,వైస్ ఎంపీపీ రామ,వేనేపల్లి వెంకటేశ్వరరావు,నాగేందర్ రెడ్డి,కలకోవ వెంకటేశ్వర్లు,జొన్నలగడ్డ కోటేశ్వరరావు,బద్దం కృష్ణారెడ్డి,బుర్ర నర్సిరెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి,హమనుతుల వెంకటయ్య,జ్ఞనేదార్ రెడ్డి,దస్తగిరి,అనిల్ రెడ్డి,నాగుల మీరా,కిరణ్ రెడ్డి,వేణు నాయక్,బి.సత్యనారాయణ,కే.వేణు,రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షాల పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

### రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్–సురేష్,(శుభోదయం న్యూస్): అత్యవసరం అయితే తప్ప బయటకి వెళ్ళకూడదు అని ఆదేశించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యం లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వరద ఉధృతినీ ఎప్పటికపుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తో మరియు అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే. రెవెన్యూ,పోలీస్ వివిధ శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా అవసరం ఉంటే నా నెంబర్ కు ఫోన్ చేయాలని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

# కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరింది : కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జూలై 26 (శుభోదయం న్యూస్): నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న



కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరింది దారిద్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగిన అత్యంత నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ యూరియా కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు రైతుల అవసరాలకు సరిపడా జిల్లాలో అందుబాటులో యూరియా ఎరువులు నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ అనంతరం తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేసిన కలెక్టర్ తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ సంబంధిత రెవిన్యూ అధికారులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ధి జరుగుతుందన్నారు ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రభుత్వం అందించిన సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో సపరేటుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు అందించడం జరిగింది అన్నారు మీ సేవలో చేసుకున్న దరఖాస్తు లను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను ఆయన పరిశీలించారు.జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఫిజికల్ స్టాక్ ,ఈపాస్ మిషన్ ద్వారా తనిఖీ ప్రైవేట్ , ఫ్యాక్స్ డీలర్స్ యూరియా బ్లాక్ మార్కెట్స్ కు తరలిపోకుండా ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. ఎంక్వయిరీలో జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగటలేదని నిర్ధారణ అయిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు.ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి

# పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, జూలై 26 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని, టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ అన్నారు. శనివారం బండి రమేష్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం



హాస్యాస్పదంగా ఉంది అని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ ఘాటు వాక్యాలు చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 250 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా సాధికారత దిశగాఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించిందాని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ బండి రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని బండి రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. చెరువుల సుందరీకరణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్ పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు, హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ.బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువల్లో చెత్త వేయవద్దు

### ప్రజలను కోరిన డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్–సురేష్,(శుభోదయం న్యూస్): మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలను కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం వివిధ డివిజన్ లలో చేపట్టిన మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షించి స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలలో నివసిస్తున్నవారు కాలువలో చెత్త , ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగు నీరు సాఫీగా ప్రవహించకుండా అడ్డుపడి వర్షాకాలంలో వరదలతో పాటు నిత్యం చుట్టు ప్రక్కల దుర్గంధం వ్యాపిస్తుందని అన్నారు . కావున ప్రజలు సహకరించి కాలువలు, రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. గాంధీ నగర్ లోని గోశాల ను సందర్శించి మున్సిపల్ వాహన సేవలు ఉపయోగించుకొని క%శీ%పోస్ట్ యార్డ్ కు వ్యర్థాలు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా విలీన గ్రామమైన లింగా పూర్ లో ప్రత్యేక పారిశుధ్య పనులతో పాటు రోడ్ల ప్రక్కన పెరిగిన తుమ్మ చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ బస్ స్టాప్ ఆక్రమించిన వారిని ఖాళీ చేయించి ఆవరణ అంతా శుభ్రం చేయించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, మెప్మా సి ఓ లు ప్రియ దర్శిని, శమంతకమణి, వార్డు అధికారులు, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్ పి లు, స్వశక్తి మహిళలు, సానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలోని ఇండోర్ స్టేడియం లో “భగీదారి న్యాయ సమ్మేళనం”లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్ –తిరుపతి, (శుభోదయం న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలోని తల్కోటరా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భగిదారి న్యాయ సమ్మేళనం కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రజా పాలనలో భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి, న్యాయం, సమానత్వం, సంక్షేమ పరిపాలనపై చర్చించేందుకు ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజలకి న్యాయం అందించాలంటే ప్రజలతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విధానాలు కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి అని పేర్కొన్నారు. ప్రజా భాగస్వామ్యాన్ని బలపరచే విధంగా ఈ రకమైన సమ్మేళనాలు మార్గనిర్దేశకంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో పలువురు జాతీయ స్థాయి ప్రజాప్రతి నిధులు, న్యాయవాదులు, సంఘటిత వర్గాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో దేశవ్యాప్తంగా మంచి పాలనకు నూతన దారులు రూపొందించే దిశగా చర్చలు సాగాయి.

## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో 25-07-2025 శుక్రవారం సాయంత్రం 7 గంటలకు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు.మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్.

## మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఘన సన్మానం

### హాజరైన కిషన్ రెడ్డి, ఈటెల, భానుక నర్మద మల్లికార్జున్, కొంతం దీపిక, బిజెపి పార్టీ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) జూలై 26: గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం, పేద ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాల అమలుకై రాష్ట్ర ప్రభుత్వాలపై, మందకృష్ణ మాదిగ ఎంతో పోరాటం చేశారని, ఆ పోరాట ఫలితంగానే, మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిందని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బోయిన్ పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్ లో బిజెపి రాష్ట్ర నాయకుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో, మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ లు హాజరై ఘనంగా సన్మానించి మందకృష్ణ మాదిగ ఒక చరిత్రత్మకమైన పోరాటం చేశారని అన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం ప్రభుత్వంపై తిరుగుబాటు యాత్ర చేసి, ఎన్నో సంక్షేమ పథకాలను సాధించిన గొప్ప ఉద్యమ నాయకుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా తనను సన్మానించిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ భవిష్యత్ కార్యచరణ ఎలా ఉంటుందో అని స్థానిక నాయకులలో చర్చనియంశంగా మారింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు, కళా మండలి జాతీయ అధ్యక్షులు అశోక్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండోల్ల జగదీష్ బాబు, ప్రజా కవులు మిట్టపల్లి సురేందర్, పాటమ్మతో రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, ఇటుక శ్రీ కిషన్ మాదిగ, మంద మధుకర్ మాదిగ, బ్యాగారి నరసింహ, కంపెల్లి శ్రీకాంత్ మాదిగ, బిజెపి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎఐ ను పరిపాలనలో ఉపయోగించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి



**హైదరాబాద్, :** ఎంసీఆర్హెచ్ఆర్డీ (మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ)లో శనివారం గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ కీలక సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సమావేశానికి ఎంసీఆర్హెచ్ఆర్డీ వైస్ చైర్‌పర్సన్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్‌అండ్ బీ ఈఎన్‌సి జయ భారతి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎంసీఆర్హెచ్ఆర్డీని దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా నిలపాలని ఆకాంక్షించారు. దీనికి ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సంస్థ స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా పురోగమించాలని సూచించారు. పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నొక్కిచెప్పారు. దేశంలోనే మొట్టమొదట పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు తగిన విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారి వరకు అందరికీ సమగ్ర శిక్షణ అందించాలని సూచించారు. అంతేకాకుండా, స్వయం సహాయక సంఘాల నాయకులకు జిల్లా, మండల స్థాయిల్లో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలని భట్టి విక్రమార్క అన్నారు. గత పదేళ్లుగా ఎంసీఆర్హెచ్ఆర్డీపై తగినంత దృష్టి సారించలేదని పేర్కొన్న ఆయన, ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్-కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.

## ఎవరైనా సరే.! నాయకులుగా ఎదగాలనుకుంటే మీ వెంటే 'జాగృతి'..



**హైదరాబాద్, :** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జులై 26 కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడింది అని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదు అని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

## ఏపీకి భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్!



**అమరావతి,:** బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం నిన్న (జూలై 25న) ఉదయం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార?ండ్ ప్రాంతంపై కేంద్రీకృతం అయింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ వాయుగుండం మరికొద్ది గంటల పాటు ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ చెప్పుకొచ్చింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న నౌకలు, పడవలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మరోసారి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల వచ్చే వారం కూడా వర్షాలు కొనసాగే ఛాన్స్ ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ పేర్కొనింది.

## సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్, :** కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండే పార్టీ అని పేర్కొన్నారు. దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకి ముఖ్యమంత్రి ఇస్తామని బీజేపీ ప్రకటించినా, శాసనసభ నాయకత్వం ఇవ్వలేకపోయిందని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి అకారణంగా తొలగించడం బీజేపీ మతిమరుపును చూపుతోందని అన్నారు. కులగణనకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ ముగ్గురు మంత్రులు, శాసనమండలి స్థానాలను ఇచ్చి బలహీన వర్గాలకు మద్దతుగా నిలిచిందని ఆయన తెలిపారు. కానీ బీజేపీ మాత్రం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడిన రాంచంద్రరావును రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం బలహీన వర్గాలకు వ్యతిరేక ధోరణి అని పేర్కొన్నారు. "మమ్మల్ని ప్రశ్నించే బీజేపీ నాయకులు ముందు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కిషన్ రెడ్డి తన మంత్రిపదవి నుంచి రాజీనామా చేసి, అరవింద్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఆర్. కృష్ణయ్య వంటి బీసీలకు మంత్రి పదవి ఇవ్వాలి" అని మంత్రి డిమాండ్ చేశారు. పాయల్ శంకర్ లాంటి వారికి బీజేపీ శాసనసభ పక్షనేత పదవి ఇవ్వలేకపోవడం దాని బలహీన వర్గాలపై నిర్లక్ష్యాన్ని చూపుతోందని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్ ప్రతిపాదన రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, దానికి బీజేపీ సహకరించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# అరకోటి మంది ఓటర్లెక్కడ?




బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళు తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు ఆసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగి పోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# లగ్జరీ ఈవీలవైపు.. సంపన్నుల చూపు

### లగ్జరీ సెగ్మెంట్లో 11 శాతానికి ఎలక్ట్రిక్ వాహనాల వాటా
### జనవరి-మే వ్యవధి గణాంకాలు
### 66 శాతం పెరిగిన మార్కెట్



న్యూఢిల్లీ: దేశీయంగా అత్యంత సంపన్నులు కాలుష్యకారక ఇంధనాలతో నడిచే వాహనాలతో పోలిస్తే క్రమంగా పర్యావరణహితమైన వాహనాల వైపు మళ్లుతున్నారు. దీనితో లగ్జరీ కార్ల విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా పెరుగుతోంది. వాహన్ పోర్టల్ గణాంకాల ప్రకారం 2024 జనవరి-మే మధ్య కాలంలో లగ్జరీ సెగ్మెంట్లో 7 శాతంగా ఉన్న ఈవీల వాటా ఈ ఏడాది అదే వ్యవధిలో 11 శాతానికి చేరింది. ఏకంగా 66 శాతం వృద్ధి చెందింది. ప్రీ-ఓన్డ్ కార్ల మార్కెట్లో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. 2025లో జూన్ నెలాఖరు వరకు అమ్ముడైన ఖరీదైన కార్లలో 10 శాతం వాటా ఈవీలదే ఉంటోంది. గతేడాది ఇదే వ్యవధిలో వీటి వాటా 5 శాతం లోపే నమోదైంది.

### కొత్త మోడల్స్ దన్ను..

మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడిలాంటి దిగ్గజ సంస్థలు ఎప్పటికప్పుడు కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతుండటం కూడా ప్రీమియం కస్టమర్లకు ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి నెలకొనడానికి కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బీఎండబ్ల్యూ ఐఎక్స్1 మోడల్ గేమ్‌చేంజర్‌గా నిల్చిందని పేర్కొన్నాయి. ఇక, తమిళనాడులోని రాణిపేటలో 2026 తొలి నాళ్లలో భారీ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఇటీవల ప్రకటించింది. ప్రాథమికంగా దీని వార్షికోత్పత్తి సామర్థ్యం 30,000 యూనిట్లుగా ఉంటుంది. ఇక అమెరికన్ దిగ్గజం టెస్లా కూడా భారత్‌లో విక్రయాలకు సిద్ధమవుతోంది. జూన్ 15న తొలి స్టోర్‌ను ముంబైలో ప్రారంభిస్తోంది. దీనితో ఎలక్ట్రిక్ వాహనాల విభాగం మరింత ఆసక్తికరంగా మారుతోంది. ప్రస్తుతం ఈవీలను ఎందుకు కొనాలి అనే సందేహం నుంచి బైటపడి ఏ ఈవీని కొనుక్కోవాలి అనే ఆలోచించే వైపు కొనుగోలుదార్లు మళ్లుతున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. తాను రెండేళ్లుగా ఈవీని ఉపయోగిస్తున్నానని పేర్కొన్నారు. మాస్ మార్కెట్ ఈవీల రేట్లు కూడా దాదాపు సంప్రదాయ ఐసీఈ వాహనాల ధరలకు కాస్త అటూ ఇటూగా ఉండటం కూడా ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్‌కి దోహదపడుతోంది. ట్యాక్సేషన్‌పరమైన ప్రయోజనాల వల్ల లగ్జరీ సెగ్మెంట్లో ఐసీఈ వాహనాలతో పోలిస్తే ఈవీల రేట్లు కొన్ని సందర్భాల్లో 4-5 శాతం తక్కువకే లభిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇక , డ్రైవింగ్‌పరంగా సౌకర్యం, చార్జింగ్ పాయింట్లు పెరుగుతుండటం వంటి అంశాలు సైతం ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తికి దోహదపడుతున్నాయని వివరించాయి. రేంజ్‌పరమైన (మైలేజీ) ఆందోళన కూడా తగ్గుతోందని పేర్కొన్నాయి.

### టాప్ ఎండ్ లగ్జరీ కార్లకు డిమాండ్

దేశీయంగా టాప్ ఎండ్ లగ్జరీ, బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలకు గణనీయంగా డిమాండ్ నెలకొందని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా తీర్చిదిద్దిన వాహనాలపై కస్టమర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అమ్మకాలపరంగా అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసినట్లు చెప్పారు. 4,238 కార్లను విక్రయించినట్లు పేర్కొన్నారు. ఎస్-క్లాస్, మేబాక్, ఏఎంజీల్లాంటి టాప్ ఎండ్ వాహన విక్రయాలు 20 శాతం ఎగిశాయని వివరించారు. కొత్తగా జీఎల్ఎస్ ఏఎంజీ లైన్‌కి సంబంధించి రెండు వాహనాలను కంపెనీ ప్రవేశపెట్టింది. వీటి ధర రూ. 1.4 కోట్ల నుంచి ప్రారంభమవుతుంది.

# ప్రభుత్వ రంగంతోనే మహిళా సాధికారత




ఎల్ఐసి కేవలం ఒక కార్పొరేట్ దిగ్గజం మాత్రమే కాదు, దేశాన్ని బాగా అర్థం చేసుకున్న విశిష్ట ప్రభుత్వ రంగ సంస్థ. మహిళలకు ఉపాధి కల్పనలో దాని స్థానం ప్రత్యేకం. 1960లలో భారతదేశంలో తాను అందించే పాలసీలు కేవలం బీమా రక్షణకే పరిమితము కాకుండా, సేవింగ్స్ అంశంపై కూడా ఎల్ఐసీ దృష్టి పెట్టింది. పిల్లల చదువులకూ, యువతుల పెళ్లిళ్లకూ అందివచ్చేలా మధ్యంతర, తుది చెల్లింపులు, బీమారక్షణ ఉండే పాలసీలను రూపొందించింది. సంస్థ చొరవ కారణంగా చాలా మంది గృహిణులు ఎల్ఐసి ఏజెన్సీ తీసుకుని విశేషంగా రాణించారు.ప్రస్తుతం ఎల్ఐసి సంస్థలో మొత్తం ఏజెంట్ల సంఖ్య 14.80 లక్షలు పైబడి కాగా , అందులో మహిళా ఏజెంట్ల సంఖ్య ఐదు లక్షలు పైమాటే.మూడేండ్లపాటు పరిమితులతో కూడిన స్టైఫెండ్‌ను చెల్లించే బీమా సఖి అనబడే ఒక ఉపాధి పథకం మహిళల కోసం ప్రత్యే కంగా జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) అమలు పరుస్తున్నది. 2024 డిసెంబర్ 9 ప్రధానమంత్రి చే ప్రారంభించబడిన ఈ పథకం కేవలం నిరు ద్యోగ మహిళలకోసం రూపొందించబడింది. ఈ మధ్యకాలంలో ఈ పథకం కింద 2 లక్షల పైగా మహిళా ఏజెంట్లను (2,05,896)ఎల్ఐసి నియమించింది.సౌత్ సెంట్రల్ జోన్ పరిధిలో (తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్) ఇప్పటికే 45 వేల మంది బీమా సఖులుగా నియామకాలు పొందారు. ఐఆర్డిఎఐ నిబంధనలానుసారం ఈ పథకం కింద ఎల్ఐసిలో ఏజెన్సీ తీసుకుని నిర్దేశిత పరిమిత వ్యాపారం సేకరించిన ప్రతి ఒక్కరికీ మొదటియేడు రూ.7వేలు, రెండవయేడు రూ.6వేలు, మూడో యేడు రూ.5వేల స్టైఫెండ్ చెల్లించబడుతుంది. ఈ పథకం దేశంలోని నిరుద్యోగాన్ని రూపుమాపుతుందని చెప్పలేం గానీ అర్ధంతరంగా చదువును ఆపేసి ఉపాధి నిస్సహాయతలో ఉన్న ఔత్సాహికులకు ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు మానేసిన చాలామంది సబలలకు తమను తాము మలచుకునేందుకు ఇది ఒక సదవకాశం. ఈ పథకాన్ని ప్రారంభించడానికీ, తదనంతర ప్రక్రియలకు ఎల్ఐసి వ్యయప్రయాసలకోర్చి ఉండవచ్చు. అయితే ఎల్ఐసి లక్ష్యాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు బీమా వ్యాపారాన్ని విస్తరింపజేయాలంటే బీమా సఖి ఒక మంచి ప్రయత్నమే. ఇందులో అంచెలంచెలుగా ఎదిగే అవకాశమూ ఉన్నది. వీరు ఐదేళ్లు ఏజెంట్‌గా పనిచేస్తే, అప్రెంటిస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అవడానికి అర్హత పొందుతారు.నిర్ణీత సర్వీసు, వయసూ దాటిన తర్వాత గ్రాట్యుటీ, వారసత్వ కమీషనూ లభించే వెసులుబాటూ ఉన్నది.గత ఆర్థిక సంవత్సరంలో బీమా సఖి పథకం ద్వారా రూ 62.36 కోట్లు చెల్లించిన ఎల్ఐసి,ఈ ఏడాది రూ 520 కోట్లు చెల్లించాలని లక్ష్యం పెట్టుకుంది. కోవిడ్-19 మహమ్మారి బీమాను ప్రాథమిక ఆర్థిక అవసరంగా చూసేలా బీమా వైపు ప్రజల దృక్పథాన్ని మార్చింది. ఇండియా స్పెండ్ సర్వే ప్రకారం, భారతీయ కుటుంబాలు తమ ఆదాయంలో 39శాతం రుణ వాయిదాలపై, 32శాతం వారి అవసరాలకు, 29శాతం విచక్షణా వ్యయంపై ఖర్చు చేస్తాయి.అత్యల్ప నికర పొదుపు ఉన్నప్పటికీ, ఎల్ఐసి చక్కటి మార్కెటింగ్ వ్యూహంతో జీవిత బీమా రంగంలో ముందంజలో ఉంది.ప్రభుత్వరంగ బీమా సంస్థలు విస్తృత వర్గాల ప్రజలను చేరుకోవడానికి ప్రత్యేక మైన, తక్కువ ఖర్చుతో కూడిన, సులభంగా అర్థమయ్యే ఆరోగ్య ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. సంఘటిత రంగ ఉపాధులలో మహిళా భాగస్వామ్యం దేశంలో నామమాత్రమే. అందుకే ఇలాంటి ప్రయత్నం ఆహ్వానించదగినదే. ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థల్లోని సంఘటిత, అసంఘటిత రంగాలన్నీ ఇలాంటి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. ఎందుకంటే నైపుణ్య లోపం యువతలో ఎక్కువవుతుండటం వల్ల ఉపాధి సాధన కష్టమౌతున్నదని అంతటా వినిపిస్తున్న రాగం. అందుచేత నైపుణ్య స్థాయిని బట్టి నూతనా విష్కరణల ద్వారా కొత్త ఉపాధిని కల్పిస్తే క్రమం తప్పని స్థిరత్వం ఏర్పడటం సులభం. కానీ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టీకరణల ద్వారా జరుగుతున్న ఉపాధి కల్పనలో మధ్యవర్తుల ప్రమేయం పెరిగి యాజమాన్యమిచ్చే మొత్తం పారితోషికంలో కోతలు పెట్టి చెల్లిస్తున్నారు. అంతే కాకుండా ఉన్న ఉపాధిలోనే జీవిత కాలం కొనసాగవలసి వస్తుంది. కానీ ప్రభుత్వ రంగంలో ఉపాధి పొందినప్పుడు పారితోషికంలో కోతలేవీ లేకపోవడమే కాకుండా కాలక్రమేణా రావలసిన ఎదుగుదలలో ఎలాంటి నష్టమూ ఉండదు. 65శాతం మంది భారతీయులు 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు. ఈ యువ మార్కెట్‌ను ఉపయో గించుకోవడానికి ,ఈ యువతరం విభిన్న అవసరా లను తీర్చడానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఏజెంట్ల నైపుణ్యాలను పెంపొందించడానికి ఒక క్రమబద్ధమైన ప్రచారాన్ని పెంచడానికి, తద్వారా బీమా విస్తృతిని పెంచడానికి బీమా సఖి పథకం ఉపయోగపడవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో బీమా సఖి యోజనను ప్రోత్సహించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖతో ఎల్ఐసి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గ్రామీణ కుటుంబాలకు వారి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశ్యం. బీమా ఉత్పత్తుల వినూత్న రూపకల్పనను ఎల్ఐసి చేపడుతున్న ఈ సందర్భం లో, బీమా సఖి ద్వారా నియామకాలు పొందిన వారు తమ కుటుంబ ఆదాయాలు పెంచుకోవడమే గాక, గ్రామీణ ప్రాంతాల్లో బీమా వ్యాప్తికి దోహద పడతారని ఆశిద్దాం.

## చాలాకాలానికి ఢిల్లీలో క్లీన్ ఎయిర్ ..!



న్యూఢిల్లీ : వాయుకాలుష్యంతో నిత్యం సతమతమయ్యే ఢిల్లీ స్వచ్ఛంగా మారింది.. చాలాకాలం తరువాత గాలి నాణ్యత మెరుగుపడి జూలై 23వ తేదీన ఆ సిటీలో ఎక్యూఐ 67 గా రికార్డయ్యింది. ఇటీవల కురిసిన వర్షాలు.. గాలుల వల్ల.. ఢిల్లీలో ఆకాశం నిర్మలంగా, గాలి స్వచ్ఛంగా మారింది. వాయు నాణ్యత సంతృప్తికర కేటగిరీలో నమోదయ్యింది. ఢిల్లీలో ఈ కేటగిరీలో ఎయిర్ క్వాలిటీ చూపించడం చాలా అరుదైన విషయం..! కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం 67 ఎక్యూఐ నమోదవ్వడం విశేషం. సాధారణంగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువ. ఫ్యాక్టరీలు, వాహనాలు, పంటల కాలుష్యంతో ఢిల్లీ ఎప్పుడూ సతమతమవుతూనే ఉంటుంది. ప్రస్తుతం అక్కడ అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు గాలి కదలికల్లోనూ మార్పు వచ్చింది. దీని వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలులు వీస్తున్నాయి. అయితే జూలై 25వ తేదీన మళ్లీ ఎయిర్ క్వాలిటీ మాడరేట్ స్థాయిలో చూపించింది. కానీ రెండుమూడు రోజుల పాటు ఆకాశంలో కాలుష్యం తగ్గడం శుభపరిణామంగా భావిస్తున్నారు. క్లీన్ ఎయిర్‌ను పాజిటివ్ సంకేతంగా చూస్తున్నారు. పర్యావరణ, రెగ్యులేటరీ పరిణామాలు.. అర్బన్ ఎయిర్ క్వాలిటీని పెంచినట్లు అధికారులు చెబుతున్నారు. సీపీసీబీ డేటా ప్రకారం %ా% ఢిల్లీలో జూలై 23వ తేదీన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 67గా ఉంది. జూలైలో ఇదే క్లీనెస్ట్ డేగా రికార్డు అయ్యింది. 51 నుంచి 100 మధ్యలో ఎక్యూఐ లెవల్స్ ఉంటే దీన్ని సంతృప్తికరంగా పేర్కొంటున్నారు. దీని వల్ల వాయు సంబంధిత రుగ్మతలు ఉండవని, సాధారణ ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని భావిస్తున్నారు. జూలై 22వ తేదీన ఢిల్లీలో వాయు నాణ్యత 103గా ఉంది. ఇది మోడరేట్ క్యాటగిరీలోకి వస్తుంది. జూలై 24వ తేదీన ఎక్యూఐ .. సంతృప్తికరంగా ఉంది. ఆ రోజు మొత్తం సాటిస్‌ఫాక్టరీ రేంజ్‌లో ఉంది. ఉదయం 9 నుంచి రాత్రి ఏడు వరకు ఏక్యూఐ 76 నుంచి 92 మధ్య ఉంది. ఇక జూలై 25వ తేదీన ఎక్యూఐ.. 128 నుంచి 136 మధ్య రికార్డు అయింది. దీన్ని మాడరేట్ కేటగిరీగా భావిస్తారు.

## ఎపి ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారింది : వైఎస్.జగన్



తాడేపల్లి (గుంటూరు) : 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా వైసిపి అధినేత వైఎస్.జగన్ పేర్కొన్నారు. శనివారం ఎక్స్ వేదికగా జగన్ పోస్టు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారు. జీఎస్టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి కేవలం 3.47 శాతం మాత్రమే ఉండగా, మొత్తం ఆదాయ రసీదులు 6.14 శాతం వఅద్ధి చూపించాయి. అదే సమయంలో అప్పుల వృద్ధి మాత్రం 15.61 శాతంగా నమోదైంది. ఇది ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు



అమరావతి :ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం నిన్నటి ఉదయం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార?ండ్ ప్రాంతంపై కేంద్రీకృతమయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం. ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం



గోవా : గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి,భార్య సునీలాగజపతి,ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు.

# జీవో 49ని శాశ్వతంగా రద్దు చేయాలి



షెడ్యూల్ ప్రాంతంలోని ప్రాంతంలోని గ్రామసభలు పీసా అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాలను పూర్తిగా నిర్వీ ర్యం చేసింది. ఈ జీవో అమలు నుండి గిరిజన గ్రామాలకు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను ఫారెస్ట్ శాఖ అడ్డుపడుతోంది. రోడ్డు, అంగన్వాడీ భవనం, త్రీఫేస్ కరెంటు ఇందిరమ్మ ఇంటి పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణన్ని సైతం అడ్డుకుంటున్నది. గిరిజన సంక్షేమ శాఖ నుండి మంజూరైన గిరి వికాసం బోర్లను సైతం ఆపుతున్నది. ఈ జీవో కొమురం భీం జిల్లాలోని వ్యవసాయానికి ప్రధాన ఆధారంగా

కొమురంభీం జిల్లాలోని 339 గ్రామాలను మహారాష్ట్రలోని తడోబా అందరి కవ్వాల్ రిజర్వుతో అనుసంధానం చేస్తూ, కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ప్రకటిస్తూ 30 మే 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో 49 తీసుకొచ్చింది ఈ జీవోలోని తొమ్మిదో పేరా చూస్తే అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిపినట్టు, ఫారెస్ట్ రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకున్నట్టు, అన్ని గ్రామాల ప్రజలు దీనికి ఆమోదం తెలిపినట్టు పేర్కొంది. ఇది ఫారెస్ట్ శాఖ ఆడుతున్న పచ్చి అబద్ధం. ఎక్కడ గ్రామసభలు జరపలేదు, ప్రజాభిప్రాయం అంతకన్నా తీసుకోలేదు. గ్రామ సర్పంచులకు తెలియకుండానే నాలుగు గ్రామాల సర్పంచ్లను కమిటీలో పెట్టి ఆమోదం తెలిపారు. ఈ జీవో విడుదల తర్వాత ఆందోళనలో పాల్గొని దాని కాపీలను దగ్ధం చేసినవారిలో ఆ సర్పంచులే ఉండటం దీనికి సాక్ష్యం. ఈ జీవో 49 పరిధిలోకి వచ్చే 339 గ్రామాలు, అందులోని రెండు లక్షల పైచిలుకు ఎకరాల భూమి పరిధి భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోనిది. భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఇక్కడ ఏ ప్రాజెక్టు చేపట్టాలన్న స్థానిక ఆదివాసీలను స్థానిక ప్రజల అభిప్రాయాలను స్థానిక గిరిజన చట్టాలను లోబడి చేపట్టాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కానీ ఫారెస్ట్ శాఖ ఈ చట్టాలను గిరిజన హక్కులను పూర్తిగా విస్మరించింది ఐదవ

ఉన్న వట్టివాగుపై ఉన్న కుమురంభీం ఆడ గ్రామ ప్రాజెక్టు, ప్రాణహిత ప్రాజెక్టులను సైతం దీని పరిధిలోనికి తెచ్చింది. దీంతో ఈ జీవో పూర్తి స్థాయిలో జిల్లా అభివృద్ధికి ఆటంకంగా మారింది. ఈ జీవో ప్రకటించినప్పటినుంచి ఆదివాసీ గిరిజన సంఘం, వామపక్షాల ఆధర్యంలో ఆందోళనలు చేపట్టాయి. కుమురం భీం జిల్లా వ్యాప్తంగా జూన్ 30న మండల, జిల్లా ఐటిడిఏ కార్యాలయాలను ముట్టడించాయి, వినతి పత్రాలు అందజేశాయి. ప్రజా సంఘాలు, ఆదివాసీ, సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాలు, ఎమ్మెల్యేలకు దరఖాస్తులిచ్చే కార్యక్రమాలు అమలు చేశాయి. రాష్ట్ర రాజధానిలోనూ ఉద్యమం ఊపందుకుంది. ఆదివాసీ సంఘాలు, వామపక్షాలు జులై 21న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్‌కి పిలుపునిచ్చాయి. ఈ బంద్ అన్ని వర్గాల ప్రజల భాగస్వా మ్యంతో విజయవంతమైంది. బంద్ సందర్భంగా వచ్చిన ప్రజా మద్దతును చూసి ప్రభుత్వం అదే రోజు సాయంత్రం జీవో 49ని తాత్కాలిక నిలుపుదల చేస్తూ మెమో నెంబర్ 3602 జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజా వ్యతిరేకత రాకుండా జనాగ్రహాన్ని చల్లార్చడానికి తాత్కాలిక నిలుపుదల చేసినట్టు కనిపిస్తున్నది. కానీ ఈ జీవోను పూర్తి స్థాయిలో రద్దు చేస్తేనే ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వం వైఖరేంటో తెలుస్తుంది. కేంద్రంలోని

బీజేపీ ప్రభుత్వం ఈ పదకొండేండ్ల కాలంగా అడవుల అభివృద్ధి, గిరిజనుల గురించి ఉపన్యాసాలు దంచికొడుతోంది. కానీ అడవులనుంచి వెళ్లగొట్టే కుట్ర చాపకింద నీరులా సాగిస్తోంది. ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయడం, అడవుల్లో నివసించే ఆదివాసీలను నిరాశ్రయులను చేయడం వంటి విధానాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా దేశమంతటా ఉన్న అడవులను ప్రయివేట్ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అస్సాం నుండి కేరళ వరకు ఇలాంటి టైగర్ కారిడర్, ఎలిఫెంట్ కారిడర్ లాంటి పేర్లతో అడవుల నుండి ఆదివాసీలను తరిమేయడం, భూములను లాక్కోవడం, వారిని అడవి నరకివేత దారులుగా చూపడం వంటివి చేస్తోంది. అడవులను కాపాడే పేరుతో వాటిని ప్రయివేటీకరించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. అడవుల్లో ఖనిజవనరుల వెలికితీత, దాన్ని వ్యాపారం చేసుకునేందుకు డైరెక్ట్‌గా ప్రధాన మంత్రి కార్యాలయమే అనుమతులిస్తోంది. రాజ్యాంగంలోని ఐదవ,ఆరవ షెడ్యూల్ ప్రాంత హక్కులు కాల రాయడం, గిరిజన హక్కులను నిర్వీర్యం చేయడం ఈ పదేండ్లలో పెరిగింది. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్‌లోని హస్ దే అనే అటవీ ప్రాంతం లోని నాలుగు లక్షల ఎకరాల అడవిని కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పింది. జార?ండ్‌లో బాక్సైట్ తవ్వకాలను, ఆంధ్రాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరిట ఆదాని సంస్థ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి అడవుల విధ్వంసం చేస్తున్నది. ఆదివాసుల జీవన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోంది. మళ్లీ గిరిజన అభివృద్ధి అంటూ మొసలి కన్నీరు కారుస్తోంది. కేంద్రం విధానాలనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు ఆచరణలో తేటతెల్లమవుతోంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగం చేత పట్టుకుని రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, హక్కుల గురించి చట్టసభలో మాట్లాడుతారు. కానీ తెలంగాణలో మాత్రం కేంద్రంలోని బీజేపీ అనుసరించే గిరిజన వ్యతిరేక విధానాలను ఆ పార్టీ నేతలు బలపరిచే విధంగా ముందుకు సాగడం బాధాకరం. అందుకే కేంద్రం చేపట్టిన అడవుల ప్రయివేటీకరణపై ముఖ్యమంత్రి తన వైఖరిని స్పష్టం చేయాలి. దేశ వ్యాప్తంగా నేషనల్ టైగర్ కంజర్వే షన్ రిజర్వ్ పేరుతో ఆదివాసీలను అడవులకు దూరం చేసే విధానాలకు వ్యతిరేకంగా నిలబడాలి. తెలంగాణలో జీవో 49 పూర్తిస్థాయిలో రద్దుచేసి ఫారెస్ట్ శాఖ అనుమతులు లేక ఆపేసిన ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించాలి. ఇందిరమ్మ ఇండ్లు, త్రిపేజ్ కరెంట్, బోర్లు, రోడ్డు, వంటి వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఇలాంటి జీవోలను తాత్కాలికంగా నిలిపేయడం కాకుండా పూర్తి స్థాయిలో రద్దు చేసి గిరిజనుల పట్ల తమ పార్టీ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలి.

# ఇడి తీరుపై మళ్లీ 'సుప్రీం' అసహనం




పాలకవర్గాలు తమ ప్రత్యర్థులపై పగ సాధించడానికి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నాయన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్నాయన్న సంగతి తెలిసిందే. ఇడి లేదా సిబిఐ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉంటుందన్న విమర్శలు కొట్టిపారేయడానికి వీలులేదు. ఇదే నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)ని వాడుకుంటున్నారని, ఇడి అధికారులూ అన్ని హద్దులు దాటేస్తున్నారని సుప్రీం కోర్టు సోమవారం (జులై 21న) తీవ్ర అసహనం వ్యక్తం చేయడం పాలకవర్గాల డొల్లతనాన్ని బయటపెట్టడమే. అంతేకాదు రాజకీయాల్లో పావుగా మారవద్దని ఇడికి కోర్టు హెచ్చరించింది. రెండు కేసుల విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వీటిలో ఒకటి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య ముడా కేసుకు సంబంధించింది. రెండోది క్లయింట్‌లకు సలహాలు ఇచ్చినందుకు సీనియర్ న్యాయవాదులకు ఇడి సమన్లు జారీ చేసిన కేసు. కర్ణాటక కేసులో దిగువ కోర్టుతోపాటు హైకోర్టు కూడా సిద్ధరామయ్య భార్యకు ఉపశమనం కల్పిస్తూ చాలా స్పష్టంగా తీర్పులు ఇచ్చినప్పటికీ ఇడి అప్పీలు చేయడాన్ని సిజెఐ ప్రశ్నించారు. రాజకీయ యుద్ధాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి కానీ ఇందులో మిమ్మల్ని ఎందుకు వాడుకుంటున్నారు? అని ఇడిని ప్రత్యక్షంగా ప్రశ్నించారు.

మహారాష్ట్రలోనూ ఇడి నుంచి ఇలాంటి వైఖరినే చూశామని సిజెఐ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇడిపై మద్రాసు హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ చట్టం పరిధిలోకి రాని అంశాలపై ఇడి కేసులు నమోదు చేయడం, ఆస్తులు జప్తు చేయడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. పాలకవర్గాల చేతిలో కీలుబొమ్మగా మారి విపక్షపార్టీల నేతలపైనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరుగుతున్నాయని, ఇడి డొల్లతనాన్ని సాక్షాత్తు సుప్రీం కోర్టే గణాంకాల సాక్షిగా ఎండగట్టడం గతంలోనూ జరిగింది. అయినా ఇడి తీరు మారడం లేదు. బిజెపి పాలనలో సిబిఐ, ఇడి దాడులు విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 2004లో ఇడి 112 దాడులు మాత్రమే చేయగా, 2022లో ఈ సంఖ్య 3010 కి చేరింది. అంటే 27 రెట్లు పెరిగిందని తెలుసుకోవాలి. మనీలాండరింగ్ కేసుల్లో నమోదవుతున్న వాటిలో ఎక్కువ శాతం శిక్షలే పడటం లేదని, ఈ విషయంలో ఇడి సాక్షాధారాలు సమర్పించడంలో విఫలమవుతోందని సుప్రీం కోర్టు గతంలో తీవ్రంగా మందలించింది. యుపిఎ హయాంలో ఇడి నమోదు చేసిన కేసులు, జప్తు చేసిన ఆస్తులు, ఎన్‌డిఎ ఏలుబడిలో గత కొన్నేళ్లుగా నమోదవుతున్న కేసులు, జప్తులను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడుతున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో (200405 నుంచి 2013 14) ఇడి ఆధ్వర్యంలో కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో 95 శాతం ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే. బిజెపి పాలిత రాష్ట్రాలన్నిటిలోనూ ఎలాంటి దాడులు జరగకపోవడం విస్మయం కలిగిస్తోంది. అంతేకాదు ఇడి విశ్వసనీయతకే ఇది సవాలు. నగదు అక్రమ చెలామణి జరిగిందని ఆరోపిస్తూ దాఖలు చేస్తున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువేనని సుప్రీం కోర్టు గతంలో వ్యాఖ్యానించడం గమనార్హం. 2014 2024 మధ్యకాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని అప్పటి కేంద్ర హోంశాఖ లోక్‌సభకు తెలియజేసింది. దీన్ని బట్టి ఇడి కేసుల దాఖలు ఎంతవరకు పక్కా సాక్షాలతో ఉంటున్నాయో చెప్పవచ్చు. అలాగే చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు రావడంతో గతంలో ఒకసారి సుప్రీం కోర్టు మందలించింది కూడా. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని, అవతలివారిని భయపెడితే మంచికన్నా చెడే ఎక్కువగా జరుగుతుందని హెచ్చరించింది. దర్యాప్తు కోసం చేసే ప్రయత్నాలను కూడా అనుమానించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మందలించింది. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న వారి పేర్లను ఇరికించడానికి అధికారులపై ఒత్తిడులు తీసుకు వచ్చే సంఘటనలు కూడా జరిగాయి. కర్ణాటకలో ఓ కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ మంత్రి బి. నాగేంద్ర పేర్లను చేర్చడానికి ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ఇద్దరు ఇడి అధికారులపై ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. ఒక కేసు విషయంలో ఇడి అధికారులు తమను బలవంతంగా సంతకాలు చేయించడానికి వేధించారని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు 52 మంది ఫిర్యాదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ డైరెక్టర్‌గా కేంద్ర ప్రభుత్వం తమ చెప్పుచేతల్లో ఉండే వ్యక్తులను నియమిస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. వారి పదవీ కాలం పూర్తయినా పొడిగిస్తున్నారని చెబుతున్నారు. 2023లో దీనికి తార్కాణంగా కొన్ని పరిణామాలు జరిగాయి.సంజయ్ కుమార్ మిశ్రా ఇడి డైరెక్టర్‌గా 2018 నవంబర్‌లో నియమితులయ్యారు. రెండేళ్లు పూర్తయిన తరువాత ఆయనను మరో ఏడాది కాలం పొడిగించారు. దానిపై సుప్రీం కోర్టును ఆశ్రయించగా పొడిగించడానికి వీలు లేదని కోర్టు 2021లో తీర్పు చెప్పింది. కానీ కేంద్రం పట్టించుకోలేదు. పైగా దీనికి సంబంధించిన చట్టాలనే సవరిస్తూ మిశ్రాకు మూడుసార్లు పదవీ కాలాన్ని పొడిగించింది. రాజుగారు తలచుకుంటే ఇక తిరుగేముంది? ఫలానావారిపై దాడులు చేయాలని కనుసైగలు చేస్తే చాలు వెంటనే జరిగిపోతాయి.

# అధఃపతనానికి అమెరికా ప్రతిష్ఠ



పత్రికలు ట్రంప్ వలస విధానాలను 'ఆర్థిక స్వయం విధ్వంసం'గా అభివర్ణించాయి. ఎందుకంటే భారతీయ టెక్ నిపుణులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు బిలియన్ల డాలర్ల విలువైన సహకారం అందిస్తున్నారు. అదే సమయంలో, భారతీయ మీడియా సంస్థలు, 'ది హిందూ', 'ఇండియా టుడే' వంటివి, ట్రంప్ వైఖరిని 'వివక్షపూరితం' అని ఖండించాయి. ఇది భారతీయ సమాజంలో తీవ్రమైన అసంతృప్తిని రేకెత్తించింది. ట్రంప్ విదేశీ విధానాలు కేవలం భారతదేశంతోనే కాకుండా ఇతర

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుండి అమెరికా- భారత్ సంబంధాలు గణనీయమైన క్షీణతను చవిచూస్తున్నాయి. అమెరికాను తిరిగి గొప్పదేశంగా మార్చాలనే ట్రంప్ లక్ష్యం దేశభక్తితో కూడిన ఆలోచనగా కనిపించినప్పటికీ, ఆయన అనుసరిస్తున్న విధానాలు, హఠాత్తు నిర్ణయాలు, అనాగరిక భాష, ప్రవర్తన అమెరికా ప్రతిష్ఠను, అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాయి. భారతీయులే లక్ష్యంగా ట్రంప్ విధానాలు భారతీయ వలసదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలలో భారతీయుల నియామకాలను నిషేధించాలని ఆయన చేసిన పిలుపు, భారతదేశంతో సంబంధాలను దెబ్బతీసేలా ఉంది. ఈ వైఖరి కేవలం ఆర్థిక సంబంధాలను మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక సాంస్కృతిక, సామాజిక బంధాలను కూడా దెబ్బతీస్తోంది. భారతీయ వలసదారులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో గణనీయమైన కృషి చేశారు. సుందర్ పిచాయ్ (గూగుల్ సిఇఒ), సత్యనాదెళ్ల (మైక్రోసాఫ్ట్ సిఇఒ) వంటి భారతీయ కంప్యూటర్ సైన్స్, సాంకేతిక నిపుణులు అమెరికా టెక్ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ట్రంప్ ఈ హెచ్చరికలు వారి సహకారాన్ని అవమానించడమే కాకుండా, అమెరికా బహు సాంస్కృతిక స్ఫూర్తిని కూడా దెబ్బతీస్తున్నాయి. అమెరికా మీడియాలో కూడా ఈ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తాయి. 'న్యూయార్క్ టైమ్స్' వంటి

దేశాలతో సంబంధాలను కూడా దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ ఇజ్రాయెల్, అలాగే ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సహాయం అందించడం, యుద్ధాలను ప్రోత్సహించడం వంటి చర్యలు అంతర్జాతీయ సమాజంలో అమెరికా నైతిక స్థానాన్ని దిగజార్చాయి. 'గార్డియన్' (యుకె), 'లే మాండే' (ఫ్రాన్స్) వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు ట్రంప్ నిర్ణయాలను 'ప్రపంచ శాంతికి ముప్పు' గా అభివర్ణించాయి. ఈ విధానాలు అమెరికాను ఒంటరిగా నిలబెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంతో సంబంధాలలో, ట్రంప్ వ్యక్తిగత విమర్శలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో స్నేహపూర్వక సంబంధాలను కూడా దెబ్బతీశాయి. ఒకప్పుడు 'మోడీ నా మంచి మిత్రుడు' అని ప్రకటించిన ట్రంప్, ఇప్పుడు భారతదేశంపై విమర్శలు గుప్పించడం, వాణిజ్య ఒప్పందాలలో అసమంజసమైన షరతులు విధించడం వంటి చర్యలతో ద్వైపాక్షిక సంబంధాలను కూడా దెబ్బతీస్తున్నాడు. భారతదేశం 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు అమెరికా సహకారంతో మరింత బలపడవచ్చునని భారతీయ విశ్లేషకులు భావించినప్పటికీ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఈ అవకాశాలను అడ్డుకుంటున్నాయి. ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా అమెరికాలోనూ, అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు జరిగాయి. అమెరికాలో, న్యూయార్క్, కాలిఫోర్నియా వంటి నగరాల్లో భారతీయ వలసదారులు, స్థానిక అమెరికన్లు ట్రంప్ వలస విధానాలకు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలతో హోరెత్తించారు. భారతదేశంలో న్యూఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో ట్రంప్ వైఖరిని ఖండిస్తూ నిరసన దీక్షలు జరిగాయి. ఈ నిరసనలు ట్రంప్ విధానాలు కేవలం ఆర్థిక సమస్యలను మాత్రమే కాకుండా మానవీయ విలువలను కూడా దెబ్బతీస్తున్నాయని స్పష్టం చేశాయి. అంతర్జాతీయంగా, యూరోపియన్ యూనియన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల పౌరులు కూడా ట్రంప్ విదేశీ విధానాలను వ్యతిరేకించారు. లండన్‌లో జరిగిన ఒక భారీ నిరసన ర్యాలీలో ట్రంప్ యుద్ధ ప్రోత్సాహక విధానాలను 'ప్రపంచ శాంతికి ముప్పు' గా అభివర్ణించారు. ఈ నిరసనలు ట్రంప్ అనాలోచిత నిర్ణయాలు అమెరికాను అంతర్జాతీయంగా ఒంటరిగా నిలబెట్టే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, ముఖ్యంగా ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌లో యుద్ధాలకు సహకారం, ప్రపంచశాంతికి విరుద్ధంగా ఉన్నాయి. అటువంటి నాయకుడికి నోబెల్ శాంతి బహుమతి లభిస్తే అది ఆ బహుమతి గౌరవాన్ని దిగజార్చడమే అవుతుంది. ప్రపంచ ప్రజలు నవ్విపోతారు. అంతర్జాతీయ విశ్లేషకులు, 'ట్రంప్ చర్యలు శాంతిని ప్రోత్సహించడం కాదు, సంఘర్షణలను రెచ్చగొట్టడం' అని స్పష్టం చేశారు. ట్రంప్ ఇజ్రాయెల్- పాలస్తీనా విధానం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, నోబెల్ శాంతి బహుమతి నిర్వాహకులు ట్రంప్‌ను పరిగణనలోకి తీసుకుంటే, అది ప్రపంచవ్యాప్తంగా నిందలను ఆహ్వానించడమే అవుతుంది. 'నోబుల్ శాంతి బహుమతి' ప్రతిష్ఠ దిగజారుతుంది. ట్రంప్ అనాలోచిత నిర్ణయాలు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి. అంతర్జాతీయ సంబంధాలలో 'ఏకాకి' అవుతుంది. ఆర్థిక సంక్షోభం, సామాజిక అసమానతలు అమెరికా పౌరులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తాయి. భారతదేశంతో సంబంధాల దెబ్బతినడం వల్ల, అమెరికా టెక్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అదే సమయంలో భారతదేశం వంటి దేశాలు చైనా, రష్యా వంటి ఇతర శక్తులతో సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చు. ఇది అమెరికా భౌగోళిక -రాజకీయ ప్రభావాన్ని బలహీనపరుస్తుంది. ట్రంప్ అనాగరిక భాష అతని మానసిక, బాహ్య ప్రవర్తన, హఠాత్తు నిర్ణయాలు, వివాదాస్పద విధానాలు అమెరికాను అంతర్జాతీయంగా ఒంటరిగా నిలబెట్టే ప్రమాదం ఉంది. భారతదేశంతోసంబంధాల దెబ్బతినడం,వలసదారులపై వివక్ష, యుద్ధ ప్రోత్సాహక విధానాలు అమెరికా నైతిక, ఆర్థిక స్థానాన్ని దిగజార్చాయి. ప్రపంచ దేశాల ప్రజలు, మీడియా, నిరసనకారులు ట్రంప్ వైఖరిని ఖండిస్తున్నారు. ఈ పరిస్థితిలో ట్రంప్ తన విధానాలను సమీ క్షించుకోవాలి లేకపోతే అమెరికా దీర్ఘకాలిక నష్టాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రపంచ శాంతి, సహకారం, బహుసాంస్కృతిక సమాజాన్ని ప్రోత్సహించే నాయకత్వం అవసరం. ట్రంప్ విభజనకర విధానాలు కాదు.